RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 17 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి శుక్రవారం 20-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ తరువాయి 2లో..



## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

- అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు
- కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు
- ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి
- విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని
- అదే విశాఖలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశం సించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. తరువాయి 2లో..

## అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

- వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు
- రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి
- దోచుకో..పంచుకో..తినుకో
- ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు



**అమరావతి, ఫిబ్రవరి19 (నేటి మనదేశమ్):** మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడు తున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబం ధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శిం చారు.. వనరులు మొత్తం తరువాయి 2లో..

## విశాఖ సముద్ర తీరంలో ఘనంగా సిటీ పరేడ్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** అంతర్జాతీయ యుద్ధనౌకల పండగ దినోత్సవంగా విశాఖ బీచ్‌లో సిటీ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేవీ ఆపరేషన్ డెమో ఆకట్టుకుంది. హెలికాప్టర్లు, యుద్ధవిమానాలు, యుద్ధ నౌకల విన్యాసాలు కనువిందు చేశాయి. మెరైన్ కమాండోల సాహసాలు సందర్శకులను ఔరా అనిపించాయి. మొత్తం 60 నౌకాదళ హెలికాప్టర్లు, విమానాలు గగనతలంలో సందడి చేశాయి.

## ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

- అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికలు
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి19 (నేటి మనదేశమ్) :** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు పర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. తరువాయి 2లో..



## 'రాష్ట్రానికి వైకాపా హానికరం'..

ఈ వార్నింగ్ నిరంతరం ఇవ్వాలి

– పయ్యావుల

వార్త.. 2 లో

## బీటీ రహదారి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ



**లేపాక్షి, ఫిబ్రవరి 19 :** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం మానేపల్లి– గౌరిగానిపల్లి బీటీ రహదారి నిర్మాణ పనులకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ భూమిపూజ చేశారు. రూ.2.60 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పులమతి చెరువులో హంద్రీనీవా జలాలకు జలహారతి ఇచ్చారు. అనంతరం కొత్తపల్లి నుంచి నాగేపల్లి రహదారికి భూమిపూజ చేశారు.

## కాన్వాయి అడ్డుకుంటే పాదయాత్రగా గుంటూరు వెళ్తా... మాజీ మంత్రి అంబటి

వార్త.. 2 లో

## అబద్ధాలు చెప్పడంలో జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చు

– హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, ఫిబ్రవరి19 (నేటి మనదేశమ్) :** హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని తరువాయి 2లో..

## సాక్షి మీడియాకు డిప్యూటీ స్పీకర్ రఘురామ లీగల్ నోటీసులు



**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** సాక్షి మీడియాకు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు పంపారు. తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేలా కథనాలు రాస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఇందిరా టెలివిజన్ ఎండీ భారతీరెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డ్ డైరెక్టర్లకు ఆయన లీగల్ నోటీసులు ఇచ్చారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకుంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని రఘురామ హెచ్చరించారు. నష్టపరిహారంగా రూ.కోటి చెల్లించాలని రఘురామ తరపు న్యాయవాది తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చు కుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించు కోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వం సానికి దారి తీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరి ష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు.

కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# డిజిటల్ రంగంలో భారత్

## విప్లవాత్మక మార్పులు

500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవ మైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్య క్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్క రిం చడంలో భారత్ కీలక పాత్ర పోషించ నుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక – ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్ధాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు..

లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్ధాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు..

వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

# 'రాష్ట్రానికి వైకాపా హానికరం'..

అమరావతి: గత ప్రభుత్వం ప్రతి శాఖలోనూ బకాయిలు మిగిల్చి వెళ్లిందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. సుమారు రూ.2వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ డబ్బుతో చాలా పథకాలు సమర్థంగా అమలు చేయవచ్చని తెలిపారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. "గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగింది. గతంలో ఆ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లింది. వైకాపా హయాంలో తెలుగుజాతి ఎన్ని కష్టాలు పడిందో చూశాం. రాష్ట్రానికి ఆ పార్టీ హానికరమనే వార్నింగ్‌ను నిరంతరం ఇస్తూనే ఉండాలి. వైకాపా నెవర్ ఎగైన్.. వన్స్ ఎగైన్ కూటమి" అని పయ్యావుల కేశవ్ వ్యాఖ్యా నించారు. పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను కూడా గత పాలకులు పట్టించుకోలేదని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న జిల్లాల వారీ సమీక్షల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన అన్నారు. పులివెందుల సమస్యలను గత పాలకులు గాలికి వదిలేస్తే.. కూటమి ప్రభుత్వం పరిష్కారానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. మల్లెల గ్రామంలో మహాత్మా జ్యోతిబాపులే ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (ఎంజేపీఏపీ బీసీ డబ్ల్యూఆర్) బాలికల పాఠశాల నిర్మాణం కోసం రూ.19.62 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బనానా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ హౌస్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారని.. దానిని ప్రారంభిం చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని చెప్పారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర నీటిసరఫరా పథకం నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. వేంపల్లి నుంచి గండి వరకు రోడ్ విస్తరణ, కాలేటి వాగు రిజర్వాయర్ తదితర పనులను గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మంత్రి వివరించారు.

## సాక్షి మీడియాకు డిప్యూటీ స్పీకర్ రఘురామ లీగల్ నోటీసులు

ఉమేష్ చంద్ర నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ పరిహారాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలన్నారు.

## కాన్వాయి అడ్డుకుంటే పాదయాత్రగా గుంటూరు వెళ్తా

### మాజీ మంత్రి అంబటి

రాజమహేంద్రవరం (నేటి మనదేశమ్) : తన కాన్వాయిని పోలీసులు అడ్డుకుంటే కారులో కాదు పది రోజులైనా, 15 రోజులైనా గుంటూరుకు కాలినడకన నడుచుకుంటూ వెళ్ళిపోతానని మాజీ మంత్రి,వైఎసఆర్ సిపి నాయకుడు అంబటి రాంబాబు పోలీసులకు స్పష్టం చేసారు. గత 18 రోజులుగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న ఆయన బుధవారం బెయిల్‌పై విడుదలయ్యారు.బుధవారం రాత్రి రాజమహేంద్రవరంలోనే బస చేసిన ఆయన గురువారం ఉదయం గుంటూరుకు బయలుదేరారు.

# కృత్రిమ మేథ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

– ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు – ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేట్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు.

ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ఎఐ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

# ఏప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

## సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఇసి ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి19 :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించ నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారులు వీలైనంత త్వరగా సన్నాహకాలను పూర్తి చేసి, ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే ఈ్రవాఎఖీని సజావుగా జరిగేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశం చేసింది.

# విద్యాసాగర విద్యార్థులు ప్రతిభ



**భీమునిపట్నం ఫిబ్రవరి 19 నేటి మన దేశమ్ :** ఇటీవల జరిగిన జిల్లా స్థాయి విశాఖపట్టణంలో చిట్టివలస జిల్లాపరిషత్ హైస్కూల్ లో జరిగిన అండర్ 17 షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా సెక్రటరీ సి. హెచ్ రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా షూటింగ్ బాల్ పోటీ లో ఎంపికై తదుపరి రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం లో ఎం పి ఎల్ బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన 44 వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ పోటీలో ఫిబ్రవరి 13,14,15 తేదీలలో విశాఖ జిల్లా తరుపున పాల్గొన్న విద్యాసాగర స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్. వంశీ, వి మోహన్ మొదటి స్థానం లో నిలవగా కె. మణి చరణ్, ఫణింద్ర, హేమంత్ లకు ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కె. శాంత కేవీఎన్ మూర్తి ఫిజికల్ డైరెక్టర్ సురేష్, బి. భాను, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులును అభినందించారు.

## కొత్తగా ఏడు సంస్థలకు భూ కేటాయింపులు

### మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి, ఫిబ్రవరి19 :** అమరావతిలో కొత్తగా 7 సంస్థలకు భూ కేటాయింపులు చేశామని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 11 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేశామని పేర్కొన్నారు. బ్యాంక్ ఉద్యోగుల నివాసాల కోసం భూ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. ఏపీ మంత్రి నారాయణ నేతృత్వంలో సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా భూ సమస్యల పరిశీలన, రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్తగా వచ్చే సంస్థలకు భూ కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడం తదితర అంశాలపై చర్చించారు.

# అబద్ధాలు చెప్పడంలో జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చు

**తరువాయి.... :** స్పష్టం చేశారు. జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. " హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు.

## విశాఖలో చిన్నారిపై లైంగిక దాడి

### ఘటనపై ఆరా తీసిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** విశాఖపట్నంలో జరిగిన ఓ దారుణ ఘటనపై ఆంధప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల వయసున్న పసికందుపై జరిగిన లైంగిక దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు నాగరిక సమాజానికి మచ్చ అని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే రాయపాటి శైలజ విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కేసు దర్యాప్తు పురోగతిని, నిందితుల వివరాలను రాయపాటి శైలజ అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆమె ఆరా తీశారు. చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కేసులో నిందితులకు చట్టప్రకారం అత్యంత కఠిన శిక్షపడేలా.. మహిళా కమిషన్ పక్షాన పర్యవేక్షిస్తామని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

## గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

### స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ పక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజాను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. గద్దర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నాయి.

# జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

**జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి**
**ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..**
**ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు**
**కెసిఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి**

**జనగామ, ఫిబ్రవరి19 :** తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు.నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-330-2026

పని పేరు: కోచింగ్ డిపో విశాఖపట్నం నందు SS-I షెడ్యూలు సమయంలో ఇంటెన్సివ్ అప్పర్ గేరు అటెన్షన్.

సుమారు పని విలువ: ₹1,96,34,867.00, బయానా: ₹ 2,48,200/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవైనాలుగు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.03.2026న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-1137/Q/25-26

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# దూసుకు వస్తున్న ఎఐ.. అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## ఘనంగా అప్పన్న సోదరి పైడితల్లమ్మ పరస మహోత్సవం

### నూతన వస్త్రాలు సమర్పించిన గంట్ల



**సింహాచలం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** సింహాద్రి నాధుడు సోదరి. అడవి వరంతోపాటు 14 పరిసర గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి పరసమహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున సింహాచలం దేవస్థానం కు చెందిన అర్చకులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి ఆరాధన గావించారు.. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తు లకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఈ అమ్మవారు అప్పన్న చరిత్రలో అత్యంత ప్రాచుర్యం పొందారు. ప్రతి ఏటా సింహాద్రి నాథుడు పైడితల్లి అమ్మవారి కుమార్తెను వివాహం ఆడటం ఆనవాయితీగా వస్తుంది.. లోక కళ్యాణార్థం నిర్వహించే అప్పన్న వార్షిక కళ్యాణము ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.. పైడితల్లి అమ్మ వారిని పరస మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామ స్తులు.. భక్తులు అమ్మ వారును దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ..ప్రత్యేక ఆహ్వానితులు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు.. డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పైడితల్లి అమ్మవారు అత్యంత మహి మాన్వి తులని నిరంతరం భక్తులకు అండగా ఉంటారని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు

## ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన తామరపల్లి అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ టీసీ దీసరి గంగరాజు



**అనంతగిరి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయితీ పందిరి మామిడి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబీకులు తామరపల్లి అప్పారావును వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతగిరి జడ్పిటిసి దిసరి గంగరాజు ఈ సందర్భంగా జడ్పిటి సభ్యులు గంగరాజు, కాకర. సింగులు తో కలిసి 50 కేజీల బియ్యం, పప్పు, నూనె నిత్య వసరాల సరుకులతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది జడ్పీటీసీ మాట్లాడుతూ జరిగినటువంటి ఈ సంఘటన దురదృష్టకరమని 70 వేల రూపాయలు డబ్బులు తులంబంగారం, వెండి పట్టా పాసుపుస్తాకాలు, ఆధార్ కార్డులు కాలిబూడిద అయ్యాయి ఇంటి సామాగ్రిలు పూర్తిగా కుటుంబంలో తల్లి దండ్రులు ఇద్దరు పిల్లలు ఉన్నారు బాధిత కుటుంబానికి సిపిఎం పార్టీ తరుపున విచారం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబ సభ్యులు ఇల్లు కాలిపోయి నిలువ నీడ లేక నిరాశ్రయులయ్యారు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రెవిన్యూ అధికారులు అనంతగిరి తాసిల్దార్ శ్రీ వీరభద్ర ఆచారి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

ఐ.ఎ.వై. గృహాలు కేటాయించి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందన్నారు. తక్షణమే ఆదుకోవాలని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం కూడా తక్షణ సాయం కింద సహకారం అందించాలని కోరడం జరుగుతుంది అలాగే వారికి రావలసిన రాయితీలు ఇస్టుమేషన్ వేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కాశీపట్నం నాయకుడు కాకర సింగులు గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు,

## బోనంగి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### – 15 లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణం ప్రారంభం



**గంట్యాడ, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** మండలంలోని బోనంగి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలుకుతూ, రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల సమయంలో చేసిన హామీ ప్రకారం సి.సి రోడ్డు నిర్మాణానికి 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు కొండపల్లి కొండలరావు గారి ప్రతిపాదన మేరకు మంజూరైన ఈ నిధులతో, గ్రామంలోని ఉప్పల పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభ మయ్యాయి. ఇంజ నీరింగ్ శాఖ అధికారి కృష్ణమూర్తి నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా సంబంధిత అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా బోనంగి గ్రామ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామ అభివృద్ధికి మంజూరైన నిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గోపిశెట్టి శంకర్రావు (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం).చెక్క గోవింద, గండ్రెటీ సత్యం గొర్ల రాంబాబు ఎన్ రమేష్, జి వి.రమణ తదితర నాయకులు


## ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ ముభారక్

### డబ్బీరు ప్రశాంతి పట్నాయక్




**భీమునిపట్నం ఫిబ్రవరి 19 నేటి మనదేశమ్ :** రంజాన్ మాసం ప్రారంభం పురస్కరించుకుని తగరపువలస 2వ వార్డు కు చెందిన భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ మహిళా అద్యుక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ముస్లిం సోదర సోదరీ మణుల కు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసం లో వీరు నిష్ట నియమాలతో ఆచరించే దీక్షలు పవిత్రంగా ఆచరించే ఉపవాసాలు వీరి జీవితంలో ఆరోగ్యం, శాంతి, సుఖ సంతోషాలు అల్లా మెండుగా ప్రసాదించాలని ఆకాంక్షించారు. భారతదేశం భిన్న త్వంలో ఏకత్వం అని, మతాలు, ప్రాంతాలు, కులాలు, భాషలు వేరైనా మన మంతా భారతీయులే అనే భావన కలిగిన గొప్ప సంస్కృతి భారతదేశం లో ఉందని ఆమే గుర్తు చేసు కున్నారు. మన దేశానికి సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒక భారతీయ ముస్లిం కావడం మన అందరికి గర్వ కారణం అని కొనియాడారు.

## నేడు ఐ సి ఏ ఐ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ రాక



**విశాఖపట్నం ఫిబ్రవరి 19 నేటి మనదేశమ్ :** ద ఇని స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ అధ్యక్షుడు డి. ప్రసన్నకుమార్ శుక్రవారం నగరానికి రానున్నారు. ఇటీవల ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన ఆయన తొలి సారిగా విశాఖ నగరానికి విచ్చేస్తున్నారు. ఇప్పటివరకు ఆయన ఐ సి ఏ ఐ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించగా, ఇటీవల జరిగిన ఎన్నికలో ఆయనకు అధ్యక్ష పదవి దక్కింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఐ సి ఏ ఐ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి కావడం విశేషం. ఇటీవల ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన ప్రసన్న కుమార్ స్వస్థలం,తమిళనాడులోని తిరువళ్లురు జిల్లా నడంబరం గ్రామం. సీఏ లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, విశాఖ నగరంలోని ఆయన స్థిరపడ్డారు. శ్రీరామ్ మూర్తి అండ్ కో లో వృత్తి జీవితం ప్రారంభించిన ఆయన దక్షిణ భారత సీ ఏ విద్యార్థి సంఘంలో ఉపాధ్యక్షుడిగా పని చేశారు.

**ఘన స్వాగతానికి ఏర్పాట్లు :** ఐ సి ఏ ఐ అధ్యక్షుడు హోదాలో తొలిసారి విశాఖ నగరానికి విచ్చేస్తున్న డి ప్రసన్నకుమార్ కు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీ ఏ విశాఖ చాప్టర్ అధ్యక్షుడు తో పాటు కార్యవర్గం ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధం అయ్యారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## శ్రీ భగవాన్ రామకృష్ణ పరమహంస జయంతి

### వివేకానంద వృద్ధాశ్రమం 13వ వార్షికోత్సవ వేడుకలు...



**అనంతగిరి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** శ్రీ భగవాన్ రాకేష్ణ పరమహంస జయంతి మరియు వివేకానంద వృద్ధాశ్రమం 13వ వార్షికోత్సవ వేడుకలను శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.జ.వీ.ూా. జహీర్ అహ్మద్ , ప్రముఖ సంఘ సేవకులు గో డి. నరసింహ చారి , శర్మ డాక్టర్ సోదరులు జలీల్ అహ్మద్ , శర్మ మొదలైన ప్రముఖుల చేతుల మీదుగా రామకృష్ణ పరమహంస చిత్రపటానికి పూలను సమర్పించారు. అనంతరం ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వివేకానంద ఆశ్రమ వాసులకు సాలువలతో సన్మానించి, నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా పేద వృద్ధులకు దుప్పట్లను అందించారు. డాక్టర్ మాట్లాడుతూ, రామకృష్ణ పరమహంస జయంతి రోజున ఈ వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడమైనది, వృద్ధుల సంరక్షణ బాధ్యతలు మేము చక్కగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా సూరాడ. అప్పారావు ,సంస్థ మహిళా సభ్యులను ఆయన కొనియాడుతూ, ఆశ్రమానికి ఆయన ఎప్పుడూ కూడా అండ దండగ ఉంటానని తెలియజేశారు. గోడి నరసింహ చారి మాట్లాడుతూ, వృద్ధాశ్రమ స్థాపించి 13 కాదు 4శీ సంవత్సరాలు అవుతున్నట్టు, వివేకానంద సంస్థ వారి సేవా కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు ముందుకు సాగాలని ఆయన తెలిపారు. డాక్టర్ సోదరులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ, మా అన్నయ్య డాక్టర్ తో సంస్థ కార్యక్రమాలకు రావడం జరిగిందని, అన్నయ్య స్ఫూర్తితో నేను కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఈ సందర్భంగా వివేకానంద ఆశ్రమానికి 5000 రూపాయలు విరాళాన్ని అందించారు, వివేకానంద సంస్థ మహిళా సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సన్ స్కూల్ లో కిడ్స్ కార్నివాల్




**భీమునిపట్నం ఫిబ్రవరి 19 నేటి మనదేశమ్ :** స్థానిక సన్ స్కూల్ నందు కిడ్స్ కార్నివాల్ అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కైతపల్లి.శ్రీనివాస్, అధ్యక్షులు లక్ష్మీ లావణ్య మరియు సొసైటీ సభ్యులు కైతపల్లి భరద్వాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధించాలనే ఉద్దేశంతో తమ సంస్థలో ప్రతి సంవత్సరము ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన రాణి రుద్రమదేవి,ఛత్రపతి శివాజీ ఏకపాత్రాభి నయములు, జానపద నృత్యాలు,సాంప్రదాయ నృత్యాలు,యోగ ప్రదర్శనలు,ఫ్యాషన్ షో మరియు ఇతర కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో అలరించాయి.అదేవిధంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రత్యేకమైన బహుమతులను అందజేశారు.

# సహాయం



రంగాపురంలో ఉండే రంగయ్య వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఉండేవాడు. ఇంటి వద్ద ఒక కుక్కను పెంచుతూ ఉండేవాడు. రంగయ్య ఇంటి దగ్గర ఉన్న చెట్టుపై రెండు కాకులు ఉండేవి. ఆ కుక్కకు కాకులతో స్నేహం ఏర్పడింది. కుక్కకు రంగయ్య పెట్టిన ఆహారాన్ని అప్పుడప్పుడూ కాకులు కూడా వచ్చి తినేవి. రంగయ్య తన పొలంలో చెరుకు తోట వేశాడు. ఒక నక్క రోజూ వచ్చి చెరకును తినేస్తూ ఉండేది. ఎవరు పాడుచేస్తున్నారనే విషయం రంగయ్యకు అర్థం కాలేదు.

ఒక రోజు తన భార్యతో 'మన అప్పులు ఎలా తీర్చాలి? పంట చేతికి వస్తే ఇల్లు మరమ్మతు చేయిద్దాం అనుకున్నాను. కానీ చెరుకు తోటను ఎవరో పాడు చేస్తున్నారు?' అని చెప్పి బాధపడ్డాడు. కాకులు, కుక్క ఆ మాటలు విన్నాయి. 'మనల్ని రంగయ్య ఎన్నో రోజుల నుంచి ఆహారం పెట్టి మంచిగా చూసుకుంటున్నాడు. ఎలాగైనా మనం రంగయ్యకు సహాయపడాలి' అని అనుకున్నాయి.

ఒకరోజు కాకులు, కుక్క చెరుకు తోట దగ్గరకు వెళ్లాయి. తోట బయట చెట్టు మీద కాకులు, చెట్టు వెనుక కుక్క దాక్కొన్నాయి. నక్క చెరుకు తోటలోకి ప్రవేశించే సమయం చూసి, అరుస్తూ నక్క మీద దాడిచేశాయి. ఆ సమయంలో అటుగా వచ్చిన రామయ్య ఆ సంఘటన చూశాడు. వాటి దెబ్బకి నక్క పరుగెత్తి పోయింది. మరుసటి రోజు నుంచి తోట చుట్టుపక్కలకు రాలేదు. కుక్కతో పాటు కాకులు కూడా సహాయపడినందుకు రామయ్య ఆనందపడ్డారు. అప్పటి నుంచి కుక్కతో సమానంగా కాకులకు కూడా ఆహారం వేయసాగాడు.

- సభావత్ చంటి,
9వ తరగతి, జెడ్పీహెచ్ఎస్, నేరెళ్ల పల్లి,
బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.

# ఇంట్లోనే విద్యుత్తు, కూరగాయలు

గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో నీటి కొరత తీవ్రంగా ఉంటుంది. అలాంటి చోట ఒక ఇంట్లో కూరగాయల సాగు జరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఇప్పుడు ఆ ఇల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

అమ్రేలిలో నివాసం ఉన్న కనూభాయ్ కర్కరే కుటుంబం నీటి కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. వారు ఉంటున్న ప్రదేశానికి 15 రోజులకోసారి మున్సిపల్ నీళ్లు వస్తాయి. వాటిని పట్టుకుని మిగిలిన రోజుల్లో పొదుపుగా వాడుకునేవారు. ఈ సమస్యకు ఏదొక పరిష్కారం వెతకాలి అని కనూభాయ్ అనుకున్నారు. 20 ఏళ్ల క్రితం కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టినప్పుడు ఒక ప్రణాళికను అమలు చేశారు. కనూభాయ్ ఒక పాధ్యాయుడు. తన ఇల్లు ఎలా ఉండాలో ఆయనే ప్లాను రూపొందించుకున్నారు. తొలుత వర్షపు నీటిని నిల్వ చేసే 20 వేలు, 8 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు భూగర్భ నీటి ట్యాంకులు నిర్మించారు. వర్షాకాలంలో కురిసిన నీరంతా ఈ ట్యాంకుల్లోకి వెళతాయి. ఈ నీటి ఆధారంగా పెరట్లో సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు మొదలు పెట్టారు.







అలాగే ఇంట్లో వాడిన నీటిని శుద్ధి చేసి మొక్కలకు అందేలా బిందు సేద్య పద్ధతి ఏర్పాటు చేశారు. సూర్యరశ్మి ఇంట్లో పడేలా పెద్ద పెద్ద కిటికీలు, ద్వారాలు పెట్టుకున్నారు. క్రాస్ వెంటిలేషన్ టెక్నిక్‌తో ఇంటికి గాలి, వెలుతురు ప్రసరణ అధికంగా ఉండేలా చూసుకున్నారు. దీంతో, పగటి పూట లైట్లు, ఫ్యాన్ల అవసరం ఉండేది కాదు. వంటగది, బాత్‌రూమ్ నుంచి వచ్చే వాడుక నీటిని రీసైకిల్ చేయడానికి రెండడుగుల పొడవైన గొట్టాలను నిర్మించారు. లోపల వ్యర్థాలలో ఉన్న సంక్లిష్ట మూలకాలను విచ్ఛిన్నం అయ్యేలా వీలు కల్పించారు. శుద్ధి అయ్యి పైపుల నుంచి బయటకు వచ్చే నీరు పెరట్లోని మొక్కలు, చెట్లకి ఉపయోగపడుతుంది. ఇంటి ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండిస్తున్నారు. ఇంటి వద్దనే 3 కిలోవాట్ల సోలార్ పవర్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేశారు. దాని ద్వారా ఇంటి విద్యుత్ అవసరాలు తీరటమే కాకా ప్రభుత్వ గ్రిడ్‌కు కరెంటు సరఫరా చేసి, నెలకు రూ.10 వేల ఆదాయం పొందుతున్నారు. కనూభాయ్ కుటుంబం తమ ఇంటికి సరిపడా నీరు నిల్వ చేయడం, విద్యుత్ సరఫరా చేయడం .. అధికారులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అందుకే కనూభాయ్ ఇంటిని 'ఆదర్శ ఇల్లు'గా గుర్తించి అవార్డు అందించారు.

## వైద్య పరికరాలకూ వర్ణ వివక్ష!

అదేంటి వైద్య పరికరాలకు వర్ణ వివక్ష ఏంటి అనుకుంటున్నారా? అదేనండి వాటి తయారీ సమయంలో రాసిన ప్రోగ్రామింగ్.. దానివల్ల అందులో తలెత్తిన సమస్యలే ఇందుకు కారణం. శరీరంలో ఆక్సిజన్ శాతం ఎంతుందో తెలుసుకోవడానికి పల్స్ ఆక్సీమీటర్లు వాడుతుంటాం. కరోనా సమయంలో వీటి అవసరం, వాడకం మరింత పెరిగింది. ఇప్పుడు ఆక్సీమీటర్ లేని ఇల్లు లేదంటే అతిశయోక్తికాదు. అయితే, ఆ వైద్య పరికరాలు వాడే వాళ్ల శరీరం రంగును బట్టి భిన్నమైన రీడింగ్స్ ఇస్తున్నట్లు తాజా అధ్యయనంలో తేలింది. భిన్నమైన రీడింగ్స్ ఎందుకు వస్తున్నాయి? దాని వెనుకున్న కారణాలేంటి? వంటి విషయాలు తెలుసుకుందాం..!పల్స్ ఆక్సీమీటర్లు రక్తంలోని ఆక్సిజన్ స్థాయిని తెలియజేస్తాయనే విషయం ఇటీవలి కాలంలో అందరికీ తెలిసిందే. కరోనా సమయంలో చాలామంది ప్రజలు తమ ఆక్సిజన్ లెవెల్స్ తెలుసుకునేందుకు వీటిపైనే ఆధారపడ్డారు. అయితే పల్స్ ఆక్సీమీటర్లలో కచ్చితత్వం లోపిస్తోందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న పల్స్ ఆక్సీమీటర్లు ముదురు రంగు చర్మం (డార్క్ స్కిన్ కలర్) ఉన్నవారి విషయంలో తప్పుగా రీడింగ్ చూపిస్తున్నాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. అనేక మంది తమ ప్రాణాలు పోగొట్టుకున్నారనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి.

## బెల్లీ ఫ్యాట్ తగ్గాలా..
## ఉదయాన్నే ఈ వాటర్ తాగితే బెస్ట్ రిజల్ట్స్..!



ఈ రోజుల్లో చాలా మంది ఊబకాయం బారిన పడుతున్నారు. బరువు పెరగడం చాలా సులభం. కానీ, బరువు తగ్గడం కూడా అంతే కష్టం. మరోవైపు, డైటింగ్, వర్కౌట్ చేసిన తర్వాత పొట్ట కొవ్వు తగ్గడానికి నెలల సమయం పడుతుంది. కానీ, మీరు త్వరగా ఫిట్ అవ్వాలనుకుంటే, వెల్లుల్లి వాటర్ తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి గార్లిక్ వాటర్ బెటర్ ఆప్షన్. ఇది పోషకాలతో నిండి ఉంది. ఆరోగ్యానికి చాలా ఉపయోగ కరంగా ఉంటుంది. వెల్లుల్లి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండె జబ్బుల నుంచి రక్షించడంతో పాటు బరువును కూడా తగ్గిస్తుంది. గార్లిక్ వాటర్ తాగడం వల్ల ఎలాంటి లాభాలు పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

బరువు తగ్గడంలో వెల్లుల్లి ఎలా పని చేస్తుంది?

వెల్లుల్లిలో ఫైబర్, కాల్షియం, విటమిన్ బి6, విటమిన్ సి, మాంగనీస్ ఉంటాయి. ఈ పోషకాలన్నీ బరువు తగ్గడానికి సహాయపడతాయి. మీరు ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని అవలంబించడంతో పాటు వెల్లుల్లి నీరు లేదా వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకుంటే, మీ బరువు ఒక వారంలో తగ్గించవచ్చు.వెల్లుల్లి శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను బయటకు పంపుతుంది. అలాగే జీర్ణశక్తిని పెంచుతుంది. ఇది వేగంగా బరువు తగ్గడానికి దారితీస్తుంది.వెల్లుల్లిలో ఆకలిని తగ్గించే గుణాలు ఉన్నాయి. దీని వల్ల ఎక్కువ తినాలనే కోరిక ఉండదు. దీన్ని తీసుకోవడం వల్ల చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంటుంది.

వెల్లుల్లి జీవక్రియను పెంచుతుంది. ఇది శక్తి స్థాయిని పెంచుతుంది. ఇది కేలరీలను బర్న్ చేస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.వెల్లుల్లి నీటిని ఎలా తయారు చేయాలి- ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తురిమిన వెల్లుల్లిని కలపండి. దీన్ని ఖాళీ కడుపుతో తాగండి. ఇలా చేయడం వల్ల మీ పొట్ట కొవ్వు సులభంగా తగ్గిపోతుంది.

## గొంతు నొప్పితో బాధపడుతున్నారా?
## సింపుల్‌గా ఇలా చేయండి !!





చలికాలంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్లు బాగా ఇబ్బంది పెడతాయి. తరచూ జలుబు-దగ్గు, గొంతునొప్పి, జ్వరం లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.చలికాలంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్లు బాగా ఇబ్బంది పెడతాయి. తరచూ జలుబు-దగ్గు, గొంతునొప్పి, జ్వరం లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ సమస్యలను ఎదుర్కోవటానికి మీరు కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే.. వెంటనే ఉపశమనం పొందవచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. దగ్గు, గొంతులో మంట, తీవ్రమైన నొప్పితో బాధపడేవారు.. ఒక చెంచా తేనె తినడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఒకవేళ తేనెను నేరుగా తినలేకపోతే.. పాలలో గాని, నీటిలో గాని కలుపుకొని తాగవచ్చు. తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మీ గొంతుకు వెంటనే ఉపశమనం కలిగిస్తాయి. దీంతోపాటు శరీరానికి అవసరమైన పలు ఔషధాలు అందుతాయి. దగ్గు, గొంతు నొప్పితో బాధపడే వారు.. యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే పుదీనా టీ తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## జీడిపప్పు ఆరోగ్యానికి మంచిదే..
## కానీ అధికంగా తింటే మాత్రమే
# ప్రమాదం..



డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర్ సీజన్‌లో తినడం చాలా మంచిది. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌లో వివిధ గుణాలు ఉంటాయి. ఈ రోజు జీడిపప్పు వినియోగం చాలా పెరిగింది. అంతే కాదు అది అందించే లాభాల గురించి చాలా చోట్ల రాస్తున్నారు.. వైద్యులు కూడా సూచిస్తున్నారు. జీడిపప్పు ప్రయోజనాల గురించి మాట్లాడుతూ.. ఇది శరీరానికి మాత్రమే కాకుండా చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర్ సీజన్‌లో తినడం చాలా మంచిది. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌లో వివిధ గుణాలు ఉంటాయి. ఈ రోజు జీడిపప్పు వినియోగం చాలా పెరిగింది. అంతే కాదు అది అందించే లాభాల గురించి చాలా చోట్ల రాస్తున్నారు.. వైద్యులు కూడా సూచిస్తున్నారు. జీడిపప్పు ప్రయోజనాల గురించి మాట్లాడుతూ.. ఇది శరీరానికి మాత్రమే కాకుండా చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఐరన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. రక్తహీనత సమస్య నుంచి ఉపశమనంను అందిస్తాయి. వీటిలో విటమిన్ సి, జింక్, మెగ్నీషియం, సెలీనియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి.

జీడిపప్పులో చాలా ప్రయోజనాలు ఉన్నప్పటికీ (జీడిపప్పు అతిగా తింటే ప్రతికూలతలు) శరీరానికి కూడా హాని కలిగిస్తుంది. మీరు జీడిపప్పును అవసరమైన దానికంటే ఎక్కువగా తీసుకుంటే అది హానికరంగా మారుతుంది. అయితే చాలా మందికి ఈ విషయం తెలియక అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటారు. ఈ ప్రతికూలతల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కడుపులో సమస్యలు

ఏదైనా కారణం వల్ల మీ కడుపు చెడిపోయినట్లయితే.. పొరపాటున ఈ స్థితిలో జీడిపప్పు తినకూడదు. ఇది పొట్ట సమస్యను మరింత పెంచుతుంది. జీడిపప్పును ఎక్కువగా తినడం వల్ల అజీర్ణం, విరేచనాలు, గ్యాస్, కడుపులో ఇతర సమస్యలు వస్తాయని కూడా నిపుణులు అంటున్నారు. అందువల్ల, జీడిపప్పును రోజూ తినండి కానీ అతిగా తినకండి.

ఊబకాయం

జీడిపప్పులో చూస్తే చాలా క్యాలరీలు ఉంటాయి, ఎక్కువగా తీసుకుంటే స్థూలకాయం వస్తుంది. ఊబకాయం ఉన్నవారు జీడిపప్పును తినకూడదని సూచిస్తున్నారు. రోజులో 4 నుండి 5 జీడిపప్పు తినడం చాలా మంచిది. ఇలా చేయడం వల్ల మీరు కూడా ఆరోగ్యంగా ఉంటారు.

అలర్జీలు

కనిపిస్తే, కొన్నిసార్లు జీడిపప్పుకు అలెర్జీ సమస్య ఉంటుంది. అలెర్జీలు మీ చర్మంపై దురద లేదా దద్దుర్లు కలిగించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇప్పటికే అలెర్జీల సమస్యను ఎదుర్కొంటున్న వ్యక్తులు జీడిపప్పు వినియోగానికి దూరంగా ఉండాలి. ఇది వారి ఇబ్బందులను మరింత పెంచే అవకాశం ఉంది.

తలనొప్పి

జీడిపప్పులో ఉండే అమినో యాసిడ్‌లు టైరమైన్, ఫినైల్‌థైలమైన్‌లు తలనొప్పికి కారణమవుతాయి. తరచుగా తలనొప్పి లేదా మైగ్రేన్‌లు ఉన్నవారు జీడిపప్పును అస్సలు తీసుకోవద్దని సలహా ఇస్తారు.

## ఎవరైనా ఆవలించడం చూసి
## ఇతరులు కూడా ఎందుకు ఆవలిస్తారు..?
## పరిశోధనలలో కీలక విషయాలు..!



ఇతరులను ఆవలిస్తున్నప్పుడు మీరు కూడా ఆవలిస్తుంటారు. అలా ఎందుకు ఆవలింతలు వస్తాయో మీరు ఎప్పుడైనా గమనించారా..? చాలా మంది ఆవులించడం అనేది నిద్రలేమి..

ఎవరైనా ఆవలించడం చూసి ఇతరులు కూడా ఎందుకు ఆవలిస్తారు..?
పరిశోధనలలో కీలక విషయాలు..!

ఇతరులను ఆవలిస్తున్నప్పుడు మీరు కూడా ఆవలిస్తుంటారు. అలా ఎందుకు ఆవలింతలు వస్తాయో మీరు ఎప్పుడైనా గమనించారా..? చాలా మంది ఆవులించడం అనేది నిద్రలేమి, నీరసాన్ని సూచిస్తుందని భావిస్తుంటారు. అయితే దీనికి కూడా ఒక సైన్స్ ఉంది. ఆవలింతలపై ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం పరిశోధన చేసింది. ఇది నిద్రకు సంబంధించినది అనే వాదనను పరిశోధన ఫలితాలు తోసిపుచ్చాయి. ఆవలింత ఎందుకు వస్తుంది. ఒకరు ఆవలింతలు తీస్తే దానిని చూసిన వారు కూడా ఆవలించడంపై వివరాలు వెల్లడించారు.

మెదడు తనను తాను చల్లగా ఉంచుకునేందుకు..

ఆవలింత మెదడుకు సంబంధించినదని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నివేదిక చెబుతోంది. మెదడు తనను తాను చల్లగా ఉంచుకోవడానికి ఇలా చేస్తుందని వెల్లడించారు. బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శరీర ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది. అదే సమయంలో, శీతాకాలంలో శరీర ఉష్ణోగ్రత బయట కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మెదడు మరింత ఆక్సిజన్‌ను లాగడం ద్వారా దాని ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది.

ఆవలింతకు.. వాతావరణానికి సంబంధం ఉందా..?

ఆవలింతకు వాతావరణానికి కూడా సంబంధం ఉందని పరిశోధకులు చెబుతున్నారు ప్రిన్స్‌టన్ యూనివర్శిటీకి చెందిన పరిశోధకులు. 180 మంది ఆవులించడాన్ని గుర్తించేందుకు పరిశోధన చేశారు. వీరిలో వేసవిలో 80 మందిని, శీతాకాలంలో 80 మందిని పరిశోధనలో చేర్చారు. వీటికి సంబంధించిన పరిశోధనా నివేదికను పోల్చిచూసినప్పుడు వేసవిలో కంటే చలికాలంలోనే ఎక్కువ మంది ఆవలిస్తున్నట్లు తేలింది. ఎదుటి వ్యక్తులను చూసే ఆవలించడం..

2004లో జరిగిన ఒక పరిశోధన ప్రకారం.. 50 శాతం మంది తమ ఎదుటి వ్యక్తి ఇలా చేయడం చూసి ఆవలించడం ప్రారంభిస్తారని తేలింది. అలాగే ఇతరులను చూసిన తర్వాత మనుషులు ఎందుకు ఆవలిస్తారో తెలుసుకునేందుకు మ్యూనిచ్‌లోని సైకియాట్రిక్ యూనివర్సిటీ హాస్పిటల్ 300 మందిపై పరిశోధన చేసింది. పరిశోధనలో పాల్గొన్న వ్యక్తులకు ఆవలిస్తూ వీడియోలు చూపించారు. దీని తర్వాత షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.వీడియో చూస్తున్నప్పుడు వ్యక్తులు 1 నుండి 15 సార్లు ఆవులించారని పరిశోధన నివేదిక చెబుతోంది. ఒక వ్యక్తి ఆవులించడం చూసినప్పుడల్లా అతని మిర్రర్ న్యూరాన్ వ్యవస్థ యాక్టివేట్ అవుతుందని పరిశోధకులు చెబుతున్నారు. దీని ప్రత్యక్ష సంబంధం మానవ మెదడుతో ఉంటుంది. మిర్రర్ న్యూరాన్ వ్యవస్థ సక్రియం అయినప్పుడు, అది ఇతరులను అనుకరించమని మానవులను ప్రేరేపిస్తుందని పరిశోధ కులు వెల్లడించారు.

# జైల్లో ఎంజాయ్ చేసిన అంబటి



**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :**
ఎట్టకేలకు మాజీ మంత్రి అంబటి రాంబాబు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. అంబటి రాంబాబుపై ఉన్న అన్ని కేసుల్లోనూ ఆయనకు బెయిల్ మంజూరు కావడం, మరే కేసులోనూ పీటీ వారెంట్ ను పోలీసులు కోరకపోవడంతో ఆయన కొద్ది సేపటి క్రితం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా అంబటిని కలిసేందుకు పలువురు వైసీపీ నేతలు జైలు దగ్గరకు వెళ్లారు. ఈ క్రమంలోనే మీడియా ప్రతినిధులతో మాట్లాడిన అంబటి కీలక వ్యాఖ్యలు చేశారు. తనను అక్రమంగా, అన్యాయంగా జైల్లో పెట్టారని, తన పెళ్లాంబిడ్డలను చంపడానికి ప్రయత్నం చేశారని, అయినా భయపడే ప్రసక్తే లేదని వ్యాఖ్యా నించారు. తాను మరింత పోరాటపటిమతో ముందుకు వెళతానని అన్నారు. తనను జైల్లో పెట్టారని, ఇప్పుడు ఏమయిందని ప్రశ్నించారు. బాధితుడిని జైల్లో పెట్టి నిందితులను వదిలేశారని ఆరోపించారు. తాను జైలు జీవితాన్ని అనుభవించలేదని, ఎంజాయ్ చేశానని అంబటి చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. తాను చేసిన వ్యాఖ్యల పట్ల పశ్చాత్తాప పడ్డానని, తనలా ఎవరైనా చేశారా అని ప్రశ్నించారు. తన పార్టీ నేతలతోపాటు, తన పార్టీకి చెందని వారు కూడా తనకు మద్దతుగా నిలిచారని, వారందరికీ ధన్యవాదలు చెప్పారు అంబటి. దేనికైనా సిద్ధపడి వైఎస్ఆర్, జగన్ వెంట నడుస్తానని...కూటమి ప్రభుత్వాన్ని కూల్చే వరకు ఎన్ని కుట్రలు, కుతంత్రాలనైనా ఎదుర్కొంటానని అన్నారు. బయటి భోజనం తినేందుకు కోర్టు ఆర్డర్ ఇవ్వలేదని, కాబట్టి జైలు అధికారులు వారి రూల్స్ ప్రకారం భోజనం పెట్టారని, కాబట్టి అది తనకు నచ్చకపోయినా తిన్నానని అన్నారు. దాడి సమయంలో అయితే పోలీసులు తనను పారిపోవాలని సలహా ఇచ్చారని కామెంట్స్ చేశారు. తాను ధైర్యాన్ని వీడను, వీడలేదని, ప్రాణాలకు తెగించే ఉన్నానని అన్నారు.

## లడ్డూ తయారీలో
# దేవుడి సొమ్ము దోపిడీపై చర్చ జరగాలి
### శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :**
'తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యి కల్తీ అయ్యిందని.. పంది కొవ్వు, గొడ్డు కొవ్వు కలిశాయని నిందలు వేసిన చంద్రబాబు.. దేవదేవుడి ప్రసాదం రూపంలో ఎలా దోచుకుంటున్నారో తేలాలి. కిలో రూ.320కి కొనాల్సిన నెయ్యిని, హెరిటేజ్‌తో సంబం ధాలున్న ఇందాపూర్ డెయిరీ ద్వారా రూ.700కి సరఫరా చేస్తూ ఎలా దోచుకు తింటున్నారో తెలియాలి. ఈ అంశంపై మండలిలో చర్చ జరగాలి. జరిగిన మోసమేంటో ప్రజలకు తెలియాలి' అని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం కుదుర్చు కుంది. ఈ రెండు సంస్థలకు ఉన్న అనుబంధంపై ప్రశ్నిస్తే తితిదేతో వివరణ ఇప్పించారు. దానికి బదులు సభలోనే చర్చించొచ్చు కదా? ప్రభుత్వంలో ఉన్నవారు

ఇలాంటి తప్పులు చేస్తే.. అధి కారంలో కొనసాగే హక్కు ఉందా? కూటమి ప్రభుత్వానికి ఒక్క రోజూ అధికారంలో కొనసాగే హక్కు లేదు' అని బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు.

**రెడ్, ఎల్లో కాదు... బ్లూ బుక్:** 'మంత్రి లోకేశ్ మీద నాకు ప్రేమ, కోపం లేవు. ఆయన ఇప్పుడిప్పుడే రాజకీయాల్లో ఎదుగుతున్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్, ఎల్లో బుక్ కాకుండా బ్లూ బుక్ రాజ్యాంగం నడిస్తే బాగుంటుంది' అని బొత్స సత్యనారాయణ అన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలనే అంశంపై శాసనమండలిలో తొలుత ప్రశ్న వేసిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు.. తర్వాత ఎందుకు ఆ ప్రశ్నను ఉపసంహరించుకున్నారని ప్రశ్నించారు.

**వాళ్లు మా పార్టీలో లేరు**
వైకాపా నాయకులకు ఒక స్టాండ్ లేదా? మండలిలో వైకాపా రెండు రకాల తీర్మానాలు ప్రవేశపెట్టిందేమని ఒక విలేకరి అడిగిన ప్రశ్నపై బొత్స స్పందిస్తూ మర్రి రాజశేఖర్, బల్లి కల్యాణ చక్రవర్తి తమ పార్టీలో లేరని, తెదేపాలో చేరారని సెల్‌ఫోన్‌లో ఫొటో చూపించారు. వాళ్ల తీర్మానంతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. 'లడ్డూ విషయంలో చంద్రబాబు దేవుణ్ని, ప్రజలను మోసం చేశారు. తప్పులు వాళ్లు చేసి వైకాపాపై బురద జల్లారు. లడ్డూకు వాడే నెయ్యిపై వాయిదా తీర్మానం ఇస్తే చర్చించడానికి ఎందుకు భయపడుతున్నారు?' అని వైకాపా ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వరుదు కల్యాణి, కల్పలతారెడ్డి, తోట త్రిమూర్తులు ప్రశ్నించారు.

# బన్నుల వద్ద విద్వేషాలు సిగ్గుచేటు
### వలికి మద్దతుగా బన్‌లు తింటున్న నాయకులు



**తాడే ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారని, వీటి పరిష్కారానికి కృషి జరగాల్సిన తరుణంలో పేదలు తినే రొట్టె దగ్గర కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టే ఘటనలు సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మతవిద్వేష చర్యలకు గురైన కోవాబన్ విక్రేత వలికి మద్దతుగా ఉండవల్లి సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి అధ్యక్షతన జరిగిన సభలో నేతాజీ మాట్లాడుతూ ఒక మతం వారిని లక్ష్యంగా చేసుకుని జరిగే దాడులు అధికమయ్యాయని, ముఖ్యంగా బతుకు తెరువు కోసం పోరాటం చేస్తున్న పేదలపై మతోన్మాద కోణంలో దాడి హేయమని విమర్శించారు. మనిషిలోని మంచితనం, మానవతా ఇంకా మిగిలి ఉన్నా యని ఇటీవల జరిగిన ఘటనలపై స్పందిస్తున్న ప్రజలను చూసైనా మతోన్మా దమూకలు బుద్ధి తెచ్చుకోవాలని కోరారు. రొట్టెలు అమ్ము కుంటూ బతికేవలికి పౌర సమాజం మద్దతుగా నిలవడం, మంత్రి లోకేష్, జనసేన నాయకులు నాగబాబు అండగా నిల వడం స్వాగతిం చదగినదని చెప్పారు. ఉన్మా దాన్ని రెచ్చగొట్టే వారిని సమాజం నుండి వెలివేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బి.వెంకటేశ్వర్లు, జె.నవీన్ ప్రకాష్, సిహెచ్.సుందర రావు, ఆర్‌వి.రాఘవయ్య, ఎస్‌కె.పీరుసాహెబ్, టి.బక్కిరెడ్డి, కె.రామకృష్ణ, వై.బర్నబాస్, కె.మేరీ, డివి.భాస్కర్‌రెడ్డి, డి.విజయ బాబు, బి.ప్రభాకర్, దుర్గారావు, బి.రామారావు పాల్గొన్నారు.

# 'ఆ రెండు' సీట్లు కాంగ్రెస్‌వే.. ఎవరికి దక్కేనో!!



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :**
తాజాగా రాజ్యసభలో ఖాళీ అవుతున్న 37 స్థానాలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అయింది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. వీటిలో తెలంగాణకు చెందిన రెండు స్థానాలు ఉన్నాయి. బీఆర్ ఎస్‌కు చెందిన కేఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన అభిషేక్ మను సింఘ్వీ పదవీకాలం ముగియనుంది.ఇక, అసెంబ్లీలో శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా జరగనున్న ఈ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ ఎస్‌కు బలం తక్కువగా ఉన్నందున ఈ రెండు స్థానాలు కూడా అధికార పార్టీ కాంగ్రెస్‌కే దక్కనున్నాయి. అయితే వీటిలో ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు కీలక చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కేంద్ర స్థాయిలో బలమైన గళం వినిపించాల్సిన అవసరం ఉంది.ఈ నేపథ్యంలో మరోసారి అభిషేక్ మను సింఘ్వీకే అవకాశం దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. పైగా ఈయన ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది కూడా. దీంతో తరచుగా కాంగ్రెస్ తరఫున సుప్రీంకోర్టులో వాద నలు వినిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను మరోసారి ప్రోత్సహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదిలా వుంటే మరో సీటు అంశం ఇప్పుడు దోబూచులాడుతోంది.ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం ఈ సీటును సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈయన సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. పైగా గత ఏడాది జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి తరఫున ఆయన పోటీ చేశారు. అయితే ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు.ఈ నేపథ్యంలో సుదర్శన్ రెడ్డికి రాజ్యసభ సీటు ఇచ్చే ఆలోచన ఉన్నట్టు సమాచారం. అప్పట్లోనే ఆయనకు పదవిపై హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అప్పట్లో, "సుదర్శన్ రెడ్డి గెలుస్తారా లేదా అనేది మాకు తెలుసు. ఆయనకు బలమైన మద్దతు ఉంటుంది," అని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఖాళీ అయిన సీటును ఆయనకు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విశాఖ ఎంపీ రూ.5వేల కోట్ల భూమి కబ్జా

**- పేదోడికి సెంటు భూమి ఇచ్చారా..? - రెండేళ్లలో ఒక్కసారైనా భరత్ ఈ ప్రాంతానికి వచ్చారా?**
**- సామాజిక భవనం ప్రారంభోత్సవంలో జెడ్‌పి చైర్మన్**



**జామి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** రెండేళ్ల లో పేదోడికి సెంటు భూమి కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వలేదు కానీ, విశాఖ ఎమ్‌పి భరత్ మాత్రం రూ.5 వేల కోట్లు విలువచేసే భూమిని దర్జాగా కబ్జా చేశారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు ఆరోపించారు. బుధవారం మండలంలోని కలగాడ పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో రూ.30 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు అన్నీ చేస్తామని మాయమాటలు చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలను పూర్తిగా విస్మరించిదని దుయ్యబట్టారు. ఎమ్‌పిగా గెలిచి రెండేళ్లు గడుస్తున్నా భరత్ మండలానికి ఒక్కసారైనా వచ్చారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో రూ.3 లక్షల కోట్లు అప్పులు చేశామని విమర్శించిన కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్లు అప్పులు చేసి, ఎవరికి ఖర్చు బెట్టిందో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో రూ.3లక్షల కోట్లు అప్పులు చేస్తే, రూ. 2.70 లక్షల కోట్లు పేదల సంక్షేమానికే ఖర్చు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షంలోనూ ప్రజల మధ్య తిరుగుతున్నామంటే, ప్రజల పక్షాన పని చేశాం కాబట్టే అని అన్నారు. గతంలో లగుడు సింహాద్రి కనుసన్నల్లో ఉండే గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, ప్రస్తుతం మండల వైసిపి నాయకత్వంలోను గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పులిరాజు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రవికుమార్, జెడ్‌పిటిసి సరయు, ఎంపిపి అరుణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తోటపల్లి, రామతీర్థ సాగర్‌పై నిర్లక్ష్యం



**విజయనగరం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** జిల్లాలో వ్యవసాయరంగ అభివృద్ధికి కీలకమైన తోట పల్లి, రామతీర్థసాగర్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం మరోసారి బయట పడింది. సుజల స్రవంతి విషయ ంలోనూ అదే రకమైన తీరుతెన్నులు కనిపి స్తున్నాయి. ఇతర జలాశయాల విషయంలోనూ మరింత దారుణ మైన దుస్థితి ఎదురవుతోంది. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లోని కేటాయింపులే ఇందుకు తార్కా ణంగా చెప్పుకోవచ్చు. 68వేల ఎకరాల ఎడమకాలువ ఆయుకట్టును స్థిరీకరిస్తూనే కుడికాలువ ద్వారా విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో 1,46,221 ఎకరాల ఆయుకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంతో తోటపల్లి ప్రాజెక్టును దాదాపు 2003లో తలపెట్టారు. ఇప్పటి వరకు రూ.869.36కోట్లు ఖర్చు చేసినట్టు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015లో తొలిసారిగా నీరు విడుదల చేశారు. మరోవైపు పనులు, పిల్లకాలువల నిర్మాణం, భూసేకరణ, పునరావాసం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రధాన కాలువ మెయింటెనెన్స్ సైతం పట్టించుకోకపోవడంతో పూడికతో నిండి ఉంది. ఫలితంగా లక్ష్యంలో మూడో వంతు ఎకరాలకు కూడా సాగునీరు అందించలేని దుస్థితి దాపురించింది. ఈనేపథ్యంలో మిగులు పనులకు రూ.110.36కోట్లు, భూసేకరణకు రూ.3కోట్లు, పునరావాస కల్పనకు రూ.106.81 కోట్లు, ఇతర అవసరాలకు రూ.1.71కోట్లు చొప్పున మొత్తం రూ.221.88కోట్లు అవసరం కానున్నాయి. ఈమేరకు ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపినట్టుగా సమాచారం. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.47. 81కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. గత ఏడాది కూడా ఇదే స్థాయిలో నిధులు కేటాయించింది. ఆచరణలో ఖర్చుచేసింది కేవలం రూ.3.54కోట్లు మాత్రమే. వాస్తవానికి 20ఏళ్ళగా తగిన కేటాయింపులు లేకపోవడం వల్లే ఇప్పటికీ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో, బడ్జెట్ అంచనాలు కూడా ఏటా పెరిగిపోతున్నాయి. మరోవైపు నెల్లిమర్ల, భోగాపురం, డెంకాడ మండ‌లాల్లో 24వేల ఎకరాల ఆయుకట్టుకు సాగునీరు అందించడంతోపాటు విజయనగరానికి తాగునీరు అందించే లక్ష్యంతో 20ఏళ్ల క్రితం చేపట్టిన రామ తీర్థసాగర్ పనులు కూడా ఇప్పటికీ అసం పూర్తిగా ఉన్నాయి. దీంతో, చుక్కనీరు అందించలేని పరిస్థితి. ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు కేవలం పనుల కోసమే రూ.127.20కోట్లు కేటాయిం చాల్సి వుంది. భూసేకరణకు మరో రూ.32 కోట్లు, పునరావాసానికి రూ.168.75 కోట్లు చొప్పున మొత్తంగా రూ.327.95 కోట్లు కేటాయిం చాల్సి వుంది. కానీ, గత ఏడాది మాదిరిగా కేవలం రూ.68కోట్ల కేటా యింపుతో ప్రభుత్వం సరిపెట్టింది. గత ఏడాది కేటాయింపులో ఖర్చుచేసింది రూ.4.55 కోట్లు మాత్రమే. సుమారు 17వేల కోట్ల వ్యవయంతో 8లక్షల ఎకరా లకు సాగునీరు అందించే లక్ష్యంతో తల పెట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.505కోట్ల 75లక్షల 10వేల కేటాయించింది. ఏటా ఇంత తక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తే అంచనా వ్యయం వందల రెట్లు పెరిగిపోయే అవకాశం లేకపోలేదు. మరోవైపు బడ్జెట్‌లో రైతుల సంక్షేమానికి తగినంతగా నిధులు కేటాయించలేదు. ఆంధ్ర, పెద్దగెడ్డ, వట్టిగెడ్డ, పెద్దగెడ్డ జలాశయాలు, డెంకాడ ఆనకట్ట గురించి బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేకపోవడం గమనార్హం. జం ఝావతి, తాటిపూడి జలాశయాలకు పట్టుమని రూ.10వేలకు మించి కేటాయించడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. వెంగళరాయ సాగర్ ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంతో రూ.1కోటి మాత్రమే కేటాయించారు. పనులకు కేటాయించింది మాత్రం 2.38లక్షలే. ముద్దువలస ప్రాజెక్టు కాలువల భూసేకరణకు రూ.66లక్షలు కేటాయించారు.

# 21న వినుకొండకు సీఎం చంద్రబాబు
### సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా



**పల్నాడు జిల్లా ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు ఈ నెల 21న వినుకొండకు రానున్న దృష్ట్యా ఏర్పాట్లపై అధికారులతో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా నరసరావు పేటలోని కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. ఎన్ఎస్‌పి గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న ప్రజా వేదిక ప్రాంగణం లోనే ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అసౌకర్యం కలగ కుండా అన్ని మౌలిక వసతులూ కల్పించాలని చెప్పారు. డిఆర్‌డిఎ ద్వారా రూ.100 కోట్లు, మెప్మా ద్వారా రూ.50 కోట్ల రుణాలను సిఎం చేతుల మీదుగా ఇప్పించాలని ఎల్‌డిఎం రాంప్రసాద్‌కు సూచించారు. రుణాల వితరణ, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై జిల్లాలో చేపడుతున్న అభ్యుదయం కార్యక్రమం, పిఎం స్వానిధి, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, వినుకొండ హార్టికల్చర్ హబ్ చర్యలు, ప్రజల నుండి తడి-పొడి చెత్త సేకరణ విధానం, అమృత్ 2.0 పథకం, పిహెచ్‌సిలలో అందుతున్న సేవలపై స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు.
సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, కాలుష్య నియంత్రణ రీజనల్ అధికారి నజీరా బేగం, ఆసుపత్రి సూపరింటెండెంట్ దయానిధి, ఎపిఎంఎస్ఐడిసి అధికారి హనుమంతరావు నాయక్, డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి, మెప్మా సిఎంఎం పద్మజ, ఉద్యానవన శాఖాధికారి వెంకట్రావు పాల్గొన్నారు.

# రైతువద్ద రూ.70 వేల లంచం

నకరికల్లు : విద్యుత్ ట్రాన్స్‌ఫారం మంజూరు చేయడానికి రైతువద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోదక శాఖ (ఏసీబీ)కి గ్రామ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ అదనపు ఎస్పీ మహేంద్ర మాత్రే తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చేజర్ల గ్రామానికి చెందిన రైతు గుండాల యోహాను తన పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారం కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మంజూరు చేయాలంటే రూ.70 వేలు ఇవ్వాలని సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ నక్కబోయిన నాగేంద్రబాబు డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు వారం కిందట ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం చేజర్ల సచివాలయం వద్ద ఏసీబీ అధికారులు మాటువేశారు. రైతు నుండి రూ.70 వేలను నక్కబోయిన నాగేంద్రబాబు తరుపున అతని తండ్రి శ్రీనివాసరావు తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి తండ్రీకొడుకులిద్దర్నీ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

# శంకర్ డ్రీమ్ ప్రాజెక్టులో ధనుష్?



ఒకప్పుడు శంకర్‌తో సినిమా చేయడానికి వివిధ ఇండస్ట్రీల టాప్ స్టార్లు, అగ్ర నిర్మాతలు లైన్లో ఉండేవారు. మెగాస్టార్ చిరంజీవి అంతటి వాడు.. స్టేజ్ మీద శంకర్‌తో సినిమా చేయాలన్న తన ఆసక్తిని బయటపెట్టుకున్నాడు. అయినా చిరుతో సినిమా చేయడానికి శంకర్‌కు వీలు పడలేదు. తమిళ అగ్ర కథానాయకులతోనే సినిమాలు చేస్తూ పోయాడు శంకర్. కానీ ఇప్పుడు శంకర్‌తో సినిమా చేయాలంటే స్టార్ హీరోలు, నిర్మాతలు భయపడే పరిస్థితి కనిపిస్తోంది. ఐ, రోబో-2లతో అంచనాలను అందుకోలేకపోయిన ఆయన.. ఇండియన్-2, గేమ్ చేంజర్ చిత్రాలతో డిజాస్టర్లు డెలివర్ చేసి తన డిమాండును బాగా తగ్గిపోయింది. ఇప్పుడు శంకరే హీరోలు, నిర్మాతల వెంటపడాల్సిన పరిస్థితి వచ్చింది. 'గేమ్ చేంజర్' తర్వాత కొంచెం గ్యాప్ తీసుకున్న ఆయన.. 'వేల్పారి' అనే బుక్ ఆధారంగా ఒక భారీ చిత్రాన్ని తీయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. కొందరు నిర్మాతలను సంప్రదించి నిరాశపడ్డ ఆయన.. బాలీవుడ్‌కు చెందిన పెన్ మూవీస్, అలాగే కోలీవుడ్లో ఆర్ టెక్ స్టూడియోస్ అనే మరో సంస్థతో చర్చలు జరుపుతున్నాడు. మల్టీస్టారర్ అయిన 'వేల్పారి'లో ముఖ్య పాత్రల కోసం విక్రమ్, రణ్వీర్ సింగ్ లాంటి స్టార్లను శంకర్ సంప్రదిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కాగా ఇప్పుడు ఈ జాబితాలోకి ఇంకో పేరు వచ్చింది. విలక్షణ నటుడు, పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ధనుష్‌తో ఓ కీలక పాత్ర కోసం ఒప్పించే ప్రయత్నంలో ఉన్నాడట శంకర్. ఇటీవల ధనుష్ కొత్త సినిమా ఓపెనింగ్‌కు కూడా శంకర్ రావడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. ధనుష్ ఏళ్ల తరబడి ఒక ప్రాజెక్టుకు అంకితం అయ్యే రకం కాదు. చకచకా సినిమాలు చేసుకుపోతుంటాడు. కానీ శంకర్‌తో సినిమా అంటే చాలా టైం పడుతుంది. ఏళ్లకు ఏళ్లు సాగుతూ ఉంటుంది. మరి ఈ ఇద్దరికీ ఎలా సింక్ కుదురుతుందో చూడాలి. 'వేల్పారి'లో ధనుష్‌కు ఆఫర్ చేస్తున్నది హీరో పాత్ర కాదు కానీ.. చాలా కీలకమైన క్యారెక్టరే అని సమాచారం. 'వేల్పారి' ఒక తమిళ యోధుడి కథ. 'పొన్నియన్ సెల్వన్' తరహాలోనే ఈ కథకూ పెద్ద హిస్టరీ ఉంది. మరి ఈ కథ అయినా శంకర్ కెరీర్‌ను మళ్లీ పట్టాలెక్కిస్తుందేమో చూడాలి.




# ఉస్తాద్ బిజినెస్ కెపాసిటీ ఎంత



ఓజి లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వస్తున్న సినిమాగా ఉస్తాద్ భగత్ సింగ్ మీద క్రమంగా హైప్ పెంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. మార్చి 26 విడుదల లాకైపోవడంతో చేతిలో ఉన్న ఇరవై ఏడు రోజులకు సరిపడా ప్రమోషన్లకు దర్శకుడు హరీష్ శంకర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈసారి సోషల్ మీడియా అభిమానులను బాగా యాక్టివ్ చేయబోతున్నట్టు సమాచారం. అయితే ఉస్తాద్ కు ఓజి రేంజ్ లో అంచనాలు లేవు. ఎంత పవన్ కళ్యాణ్ మూవీ అయినా ఎగ్జైట్ మెంట్ కలిగేలా పబ్లిసిటీ మెటీరియల్ సిద్ధం చేయాలి. హరిహర వీరమల్లు విషయంలో ఇది నిర్లక్ష్యానికి గురి కావడం వల్లే ఓపెనింగ్స్ తప్ప పెద్దగా చెప్పుకునే వసూళ్లు రాలేదు. ఉస్తాద్ భగత్ సింగ్ కు ఆ టెన్షన్ లేకపోయినా కాంబినేషన్ పరంగా అభిమానుల నమ్మకం పరంగా ఫిఫ్టీ ఫిఫ్టీ అన్నట్టుగా ఉంది. కారణం దర్శకుడు హరీష్ శంకర్ గత చిత్రం మిస్టర్ బచ్చన్ దారుణంగా పోవడమే. కాకపోతే గబ్బర్ సింగ్ ఇచ్చిన వీరాభిమానిగా ఆయన మీద కాన్ఫిడెన్స్ ఫ్యాన్స్ లో ఉంది. ముందైతే ఇది తేరి రీమేక్ కాదని, స్టోరీ పూర్తిగా కొత్తదనే అభిప్రాయం కలిగించేలా టీజర్, ట్రైలర్ కట్ చేయాలి. ఇక వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలు ఊపందుకున్నాయి. మైత్రి సంస్థ థియేటర్స్ నుంచి వంద నుంచి నూటా యాభై కోట్ల మధ్యలో బిజినెస్ ఆశిస్తోందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఇంకా ఫైనల్ కాలేదు. సంక్రాంతి తర్వాత బాక్సాఫీస్ పూర్తిగా డ్రై అయిపోవడంతో ఉస్తాద్ భగత్ సింగ్ కు సునామిలా ఓపెనింగ్ వస్తుందని, మౌత్ టాక్ పాజిటివ్ ఉంటే కనక ఓజి స్థాయిలో రెవిన్యూ ఆశించవచ్చని బయ్యర్లు అంచనా వేస్తున్నారు. సరైన కంటెంట్ లేక థియేటర్లకు దూరంగా ఉన్న మాస్ జనాలు పవన్ కోసం ఖచ్చితంగా వస్తారనేది నిర్మాతల ధీమా.

# విష్ణు డబుల్ ధమాకా లేదు



ఒక హీరో సినిమాలు రెండు ఒకే రోజు రిలీజ్ కావడం అన్నది రేర్ ఫీట్. తెలుగులో ఈ రికార్డు నందమూరి బాలకృష్ణ, నానిల పేరు మీద మాత్రమే ఉంది. తొంభైవ దశకంలో నందమూరి బాలకృష్ణ చిత్రాలు 'బంగారు బుల్లోడు', 'నిప్పురవ్వ' ఇలా రిలీజ్ కాగా.. మళ్లీ చాలా ఏళ్లకు నేచురల్ స్టార్ నాని మూవీస్ 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'జెండాపై కపిరాజు' ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. రెండుసార్లూ ఒక సినిమా బాగా ఆడింది. ఇంకోటి దెబ్బ తింది. ఐతే గత ఏడాది తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ ఫీట్ రిపీట్ చేసేలా కనిపించాడు. అతడి సినిమాలు డ్యూడ్, ఎల్ఐకే దీపావళి పోటీకి సై అన్నాయి కానీ.. తర్వాత 'డ్యూడ్' మాత్రమే రిలీజైంది. 'ఎల్ఐకే' వెనక్కి వెళ్లిపోయింది. ఐతే తాజాగా టాలీవుడ్ యంగ్ హీరో శ్రీ విష్ణు సినిమాలు విష్ణు విన్యాసం, మృత్యుంజయ్ ఒక్క రోజు వ్యవధిలో రిలీజ్ కానున్నట్లు ఇటీవల అప్‌డేట్స్ వచ్చాయి. ఈ నెల 27న మృత్యుంజయ్, 28న విష్ణువిన్యాసం రిలీజవుతాయని మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పుడు కథ మారింది. శ్రీ విష్ణు కూడా ప్రదీప్ రంగనాథన్ బాటలో నడిచాడు. ఒక సినిమాను వాయిదా వేయించాడు. ఈ నెల చివరి వారంలో విష్ణు విన్యాసం మాత్రమే విడుదల కానుంది. చెప్పినట్లే ఈ నెల 28న ఈ చిత్రం విడుదల కానుంది. మృత్యుంజయ్ వాయిదా పడనుంది. ఈ విషయాన్ని విష్ణు విన్యాసం ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో విష్ణు ధ్రువీకరించాడు. మృత్యుంజయ్ కొత్త రిలీజ్ డేట్ మేకర్స్ ప్రకటిస్తారని అతను చెప్పాడు. కొన్ని రోజుల ముందు ఈ రెండు చిత్రాలు ఒకే డేటుకు వస్తాయి అన్నపుడు తాను చాలా టెన్షన్ పడ్డట్లు విష్ణు వెల్లడించాడు. ఆ టైంలో ఏం చెయ్యాలో అర్థం కాలేదని.. ఐతే ఇండస్ట్రీలో చాలామంది నిర్మాతలు, హీరోలు ఫోన్ చేసి టెన్షన్ పడొద్దు అని చెప్పారన్నాడు.

# వారణాసికి అన్నీ పక్కా ప్లానింగ్



రాజమౌళి సినిమాలంటే చెప్పిన డేటుకి రావు అని ప్రేక్షకులు ముందే బలంగా ఫిక్సయిపోయి ఉంటారు. ఆయన చివరి చిత్రం 'ఆర్ఆర్ఆర్' రిలీజ్ గురించి కూడా మొదలైనపుడు చాలా ధీమాగా స్టేట్మెంట్ ఇచ్చారు జక్కన్న. 2020 పక్కాగా సినిమా రిలీజవుతుందని ధీమాగా చెప్పారు. తీరా చూస్తే.. కరోనా సహా పలు కారణాల వల్ల ఆ చిత్రం 2022లో కానీ రిలీజ్ కాలేదు. ఆ సినిమా విడుదలప్పుడు ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన మీద వచ్చిన మీమ్స్ చూసి పగలబడి నవ్వాడు రాజమౌళి. 'ఆర్ఆర్ఆర్' కంటే ముందు బాహుబలి, ఈగ చిత్రాలు సైతం అనుకున్న దాని కంటే చాలా ఆలస్యం అయ్యాయి. ఇప్పుడిక వర్తమానంలోకి వస్తే రాజమౌళి కొత్త చిత్రం 'వారణాసి'కి చాలా ముందుగానే రిలీజ్ డేట్ ఖరారు చేశారు. గత ఏడాది టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసినపుడు 2027 సమ్మర్ రిలీజ్ అని ప్రకటించిన చిత్ర బృందం.. ఇటీవలే ఏప్రిల్ 7 అంటూ డేట్ కూడా ఇచ్చేసింది. కానీ ఆ టైంకి పక్కాగా సినిమా వస్తుందా అనే విషయంలో అనుమానాలతోనే ఉన్నారు ప్రేక్షకులు. కానీ ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్‌తోనే టీం రంగంలోకి దిగినట్లుంది. సినిమా విడుదలకు 8 నెలల ముందే బ్యాగ్రౌండ్ స్కోర్ పనులు మొదలు కానున్నాయట. తాను ఈ ఏడాది సెప్టెంబరు నుంచే 'వారణాసి'కి బీజీఎం చేయడం మొదలుపెట్టబోతున్నట్లు సంగీత దర్శకుడు కీరవాణి తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన ఇంత ముందుగా బీజీఎం పని మొదలుపెడుతున్నారంటే అప్పటికి ఆయన చేతికి ఔట్ పుట్ అంతా వచ్చేస్తుందన్నమాట. భారీగా విజువల్ ఎఫెక్ట్స్, ప్రి ప్రొడక్షన్ వర్క్ ముడిపడ్డ సినిమా 'వారణాసి'. కాబట్టి విడుదలకు చాలా ముందుగానే చిత్రీకరణ పూర్తి కావాలి. ఆ దిశగానే జక్కన్న అండ్ టీం అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ ఏడాది మధ్యకల్లా షూట్ ఒక కొలిక్కి వచ్చే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణతో పాటే వీఎఫెక్స్ పనులు కూడా సమాంతరంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. అన్నీ ప్లాన్ ప్రకారమే నడుస్తున్నాయి కాబట్టి ఈసారి చెప్పిన రిలీజ్ డేట్‌కు జక్కన్న కట్టుబడితే ఆశ్చర్యం లేదు.



# బిజినెస్ న్యూస్



## స్టూడెంట్స్‌కు అడోబ్ గుడ్‌న్యూస్.. ఈ యాప్స్ ఫ్రీ

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అడోబ్ గుడ్‌న్యూస్ చెప్పింది. తన AI-ఆధారిత క్రియేటివ్, ప్రొడక్టివిటీ టూల్స్‌ను ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో భాగంగా ఈ ప్రకటన చేసింది. ఈ ఆఫర్‌లో భాగంగా అడోబ్ ఫోటోషాప్, అక్రోబాట్, అడోబ్ ఫైర్‌ఫ్లై టూల్స్‌ను భారత్‌లోని గుర్తింపు పొందిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉచితంగా పొందొచ్చు. సాఫ్ట్‌వేర్ యాక్సెస్‌తో పాటు, ఈ టూల్స్ ఉపయోగించడంపై శిక్షణ, కరిక్యులమ్, సర్టిఫికేషన్ కూడా అడోబ్ అందించనుంది. కంటెంట్ క్రియేటర్ ల్యాబ్ సదుపాయం ఉన్న 15వేల స్కూళ్లు, 500 కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు ఈ సౌలభ్యం లభిస్తుంది. దీంతో పాటు నాస్కామ్‌తో కలిసి AI-ఫస్ట్ లెర్నింగ్ కోర్సులు, సర్టిఫికేషన్లను కూడా అడోబ్ అందించనుంది. దీన్ని అడోబ్ వ్యూహాత్మక పెట్టుబడిగా అభివర్ణించింది. భారతదేశంలోని లక్షలాది మంది విద్యార్థులకు సృజనాత్మకతను పెంచేందుకు అడోబ్ తనవంతు కృషి చేస్తోందని, AI నైపుణ్యాలను పొందడంలో సహకరిస్తోందని అడోబ్ ఛైర్మన్, సీఈఓ శంతను నారాయణ్ పేర్కొన్నారు.

## మార్కెట్‌కు యుద్ధ భయాలు.. 8 లక్షల కోట్లు ఆవిరి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి చేస్తుందన్న భయాలు, ఫెడ్ వడ్డీ రేట్లపై గందరగోళం కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

ప్రధాన కారణాలు ఇవే..

ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి



పాల్పడొచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి. ఓ వైపు పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలాన్ని మోహరిస్తుండగా.. ఇరాన్ తన అణుస్థావరాలను రక్షించుకొనే పనిలో పడింది. దీనికితోడు ఉక్రెయిన్- రష్యా మధ్య అమెరికా మధ్యవర్తిత్వంలో జరుగుతున్న శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

అమెరికా ఫెడ్‌కు సంబంధించిన మినిట్స్ తాజాగా బయటికొచ్చాయి. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో ఫెడ్ అధికారుల విషయంలో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు వచ్చేంత వరకు వేచి చూడాలని కొందరు అభిప్రాయపడుతుండగా.. మరికొందరు మాత్రం ద్రవ్యోల్బణం తిరోగమనం పట్టేంత వరకు వడ్డీ రేట్లు తగ్గించకూడదన్న అభిప్రాయంతో ఉన్నారు. దీర్ఘకాలం పాటు అమెరికా వడ్డీ రేట్లు తగ్గించకపోతే భారత్ వంటి వర్ధమాన మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతుంది.

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకొన్న వేళ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్ల మార్కును దాటింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూలాంశం. పైగా సెన్సెక్స్, నిఫ్టీ ఇటీవల వరుస లాభాల వేళ మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మార్కెట్ సూచీలను ముందుకు నడిపించే పాజిటివ్ అంశాలేవీ లేకపోవడంతో మార్కెట్ సూచీలు భారీగా నష్టపోయాయి.


## కెమెరా ప్రియుల కోసం వివో వీ70, వీ70 ఎలైట్



ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో కెమెరా ప్రియుల కోసం దేశీయ మార్కెట్‌లోకి రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. తన వీ సిరీస్‌లో వీ70, వీ70 ఎలైట్ పేరిట రెండు స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఇందులో వీ70 ఎలైట్ హైఎండ్ కాన్ఫిగరేషన్‌తో కూడిన ఫోన్. ఈ రెండు ఫోన్లూ జీస్ (Zeiss) పార్ట్‌నర్‌షిప్‌తో వస్తుండడం విశేషం. 6,500 ఎంఏహెచ్ బిగ్‌బ్యాటరీతో, స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్ల వివరాలు ఇప్పుడు చూద్దాం.

వివో వీ70, వీ70 ఎలైట్ రెండూ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజన్ఓఎస్ 6తో పనిచేస్తాయి. వీటికి నాలుగేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. రెండు ఫోన్లలోనూ 6.59 అంగుళాల ఎం9 అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేటుకు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తాయి. ఐపీ68, ఐపీ69 రేటింగ్‌తో వస్తున్నాయి. వివో వీ70లో స్నాప్‌డ్రాగన్ 7 జన్ 4 ప్రాసెసర్ అమర్చగా.. వీ70 ఎలైట్‌లో స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జన్ 3 చిప్‌సెట్‌ను అమర్చారు. రెండు ఫోన్లలోనూ జీస్ పార్ట్‌నర్‌షిప్‌తో కూడిన ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ టెలి ఫొటోలెన్స్, 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. రెండు ఫోన్లలోనూ 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90వా ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో తీసుకొచ్చారు. ఈ ఫోన్ల బరువు 194 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే.. వివో వీ70 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.45,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.49,999కు లభిస్తుంది. వీ70 ఎలైట్ మొత్తం మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.51,999గా కంపెనీ పేర్కొంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.56,999, 12జీబీ+ 512 జీబీ వేరియంట్ ధర రూ.61,999గా నిర్ణయించింది. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యెస్ బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు కంపెనీ డిస్కౌంట్ అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఆన్‌లైన్ స్టోర్లలో లభ్యం కానున్నాయి.

## ఏఐ రాకతో లేఆఫ్‌ల్లోనూ పోటీ: హెచ్చరించిన అమెరికా వ్యాపారవేత్త



కృత్రిమమేధతో ఉద్యోగాలు పోతాయనే ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతోంది అమెరికా వ్యాపారవేత్త ఆండ్రూ యాంగ్ చేసిన వ్యాఖ్యలు అందుకు తగ్గట్టే ఉన్నాయి. రానున్న 12-18నెలల్లో లక్షల ఉద్యోగాలు పోతాయని, వాటిల్లో భారీ సంఖ్యలో వైట్‌కాలర్ జాబ్స్ ఉంటాయని జోస్యం చెప్పారు. కోడర్స్, మార్కెటర్స్ (ప్రకటనల విభాగ సిబ్బంది), మిడిల్ మేనేజర్లు, కాల్ సెంటర్ సిబ్బంది అందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఒక సంస్థ తన ఉద్యోగుల సంఖ్యలో కోతపెడితే.. ప్రత్యర్థులు కూడా అలాంటి నిర్ణయాలు అమలు చేయాల్సిన ఒత్తిడి తలెత్తుతుందన్నారు. "సిబ్బంది సంఖ్యను తగ్గించుకుంటే స్టాక్‌మార్కెట్ సానుకూలంగా స్పందిస్తుంది. లేకపోతే భిన్నంగా ఉంటుంది. దాంతో ఇదొక పోటీగా మారుతుంది" అని యాంగ్ అభిప్రాయం వ్యక్తంచేశారు. నాన్ టెక్నికల్ విభాగంలో కూడా ఏఐ ప్రభావం ఉంటుందని యాంగ్ వెల్లడించారు. "డ్రై క్లీనర్, డాగ్ వాకర్, హెయిర్‌స్టైలిస్ట్ లాంటి ఉద్యోగాల్లో కొందరు ఉన్నారనుకుందాం. ఇతర ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నవారికి ఉపాధిపోతే ఆ ప్రభావం ఈ చిన్న ఉద్యోగస్థులపై పడుతుంది. ఉతకడానికి బట్టలు ఇవ్వరు. వారి కుక్కలను వారే తీసుకువెళ్తారు.

# ఎఐ సదస్సులో వివాదం



- భారత్ ఆవిష్కరణ అంటూ చైనా తయారీ రోబో డాగ్ ప్రదర్శన
- క్షమాపణలు చెప్పిన గాల్గొటియాస్ యూనివర్శిటీ

న్యూఢిల్లీ : కృత్రిమ మేథస్సు (ఎఐ)పై ఇక్కడ జరుగుతున్న సదస్సులో ఒక వివాదం చోటు చేసుకుంది. చైనా తయారీ రోబో డాగ్‌ను తమ స్వంత ఆవిష్కరణగా చెప్పడంతో భారత్‌కు చెందిన గాల్గొటియాస్ యూనివర్శిటీ తీవ్ర విమర్శలను, వ్యాఖ్యలను ఎదుర్కొనాల్సి వచ్చింది. తమ స్టాల్‌లో ఒక రోబో డాగ్‌ను ప్రదర్శిస్తూ అది తమ సంస్థే అభివృద్ధిపరిచిందని ఆ ప్రతినిధి ఒకరు తప్పుగా చెప్పిన వీడియో వైరల్ కావడంతో గాల్గోటియాస్ యూనివర్శిటీ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. ఆ రోబో డాగ్‌ను ప్రదర్శించిన ఆ ప్రతినిధిని నేహా సింగ్‌గా గుర్తించారు. ఇంతకీ ఆ రోబో డాగ్ చైనాకు చెందిన యునిట్రీ రోబోటిక్స్ అనే సంస్థ తయారు చేసిందని వెల్లడైంది.

గాల్గొటియాస్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అయిన నేహా సింగ్ డిడి న్యూస్‌తో మాట్లాడుతూ ఆ రోబో డాగ్ పేరు 'ఆరియన్' అని, దాన్ని తమ సెంటర్‌లో అభివృద్ధి పరిచామని చెప్పారు. అయితే తర్వాత ఆ రోబోటిక్ డాగ్ జిఓటు మోడల్ అని దాన్ని చైనా సంస్థ తయారు చేసిందని, ప్రస్తుతం 2లక్షల రూపాయిల నుండి అది అందుబాటులో వుందని ఆన్‌లైన్ యూజర్లు గుర్తించారు. బుధవారం దీనిపై యూనివర్శిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. రోబోను తాము తయారుచేయలేదని ఇది తప్పుడు ప్రచారమని పేర్కొంది. అంతర్జాతీయంగా అందుబాటులో వున్న ఎఐ సాధనాలను, వనరులను ఉపయోగిం చడం ద్వారా వాస్తవిక నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవడానికి విద్యార్థులకు వీటిని ఉపయోగిస్తూ వుంటామని వివరించింది .అనంతరం వివాదాస్పదమైన వీడియోలో కనిపించిన ప్రొఫెసర్ నేహాసింగ్ విలేకర్లతో మాట్లాడుతూ, తన వ్యాఖ్యలు తప్పుగా అర్ధమయ్యాయన్నారు. "నేనేం చెప్పాలనుకున్నానో బహుశా సరిగా చెప్పలేకపోయి వుండవచ్చు, లేదా నేనేం చెప్పానో మీకు సరిగా అర్ధమై వుండకపోవచ్చు." అని వ్యాఖ్యానించారు. అయితే యూనివర్శిటీ నిజాయితీగా వ్యవహరించలేదంటూ సోషల్ మీడియా యూజర్లు విమర్శలు చేస్తున్నారు.

ఈ వివాదం రేగిన నేపథ్యంలో సదస్సు ప్రాంగణంలోని స్టాల్‌ను ఖాళీ చేయాల్సిందిగా యూనివర్శిటీని ఆదేశించినట్లు వార్తలు వచ్చాయి.

కానీ తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని ఫ్యాకల్టీ సభ్యులు తెలిపారు. అయితే కొద్ది గంటల తర్వాత ఆ స్టాల్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. ఆ స్టాల్ వద్ద ఎవరూ లేరని బిబిసి విలేకరి కూడా తెలిపారు.

# మధ్యప్రాచ్యంలో సైనిక బలగాలు మోహరిస్తున్న అమెరికా

- తాజాగా 50కి పైగా యుద్ధ విమానాల తరలింపు



వాషింగ్టన్ : మధ్యప్రాచ్యంలో అమెరికా తన సైనిక బలగాలను మరింతగా పెంచింది. గత ఇరవై నాలుగు గంటల వ్యవధిలో ఆ ప్రాంతానికి యాభై ఫైటర్ జెట్ విమానాలను పంపింది. ఒక వైపు ఇరాన్ అణు కార్యక్రమంపై జెనీవాలో చర్చలు జరుగుతున్న సమయంలోనే మరో వైపు అగ్ర రాజ్యం యుద్ధ సన్నాహాలు చేసుకుంటోంది. మధ్యప్రాచ్యంలో వైమానిక, నౌకా సామర్ధ్యాన్ని పెంచేందుకే ఈ చర్య తీసుకున్నామని అమెరికా అధికారులు తెలిపారు. ఎఫ్-22, ఎఫ్-35, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఆ ప్రాంతం దిశగా కదులుతున్నాయని స్వతంత్ర ఫ్లయిట్ ట్రాకింగ్ డేటా, సైనిక ఏవియేషన్ మానిటర్స్ చెబు తున్నాయి. వీటితో పాటు యుద్ధ విమానాలకు అవసరమైన ఇంధనాన్ని నింపుకొని కొన్ని ట్యాంకర్లు కూడా ఆ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. ఇదంతా చూస్తుంటే అమెరికా దళాలు ఏ క్షణంలో అయినా ఇరాన్‌పై యుద్ధానికి దిగవచ్చునని అర్ధమవుతోంది. గత 24 గంటల వ్యవధిలో యాభైకిపైగా యుద్ధ విమానాలు మధ్య ప్రాచ్యానికి తరలి వెళ్లాయని అమెరికా అధికారి ఒకరు ఆక్సియాస్ వార్తా సంస్థకు తెలియజేశారు. ఇదిలావుండగా అమెరికాకు చెందిన యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ యుద్ధ విమాన వాహక నౌక కరేబియన్ నుంచి బయలుదేరింది. అది ఇప్పుడు అట్లాంటిక్ సముద్రం మధ్యలో ఉంది. ఈ నౌకతో పాటు మూడు క్షిపణి విధ్వంసక నౌకలు... యూఎస్ఎస్ మహాన్, యూఎస్ఎస్ బెయిన్ బ్రిడ్జ్, యూఎస్ఎస్ విన్‌స్టన్ చర్చిల్ కూడా ప్రయాణిస్తున్నాయని పేరు చెప్పడానికి ఇష్టపడని నౌకాదళ అధికారి ఒకరు చెప్పారు. ఇవి ఇరాన్ సమీపంలోని సముద్ర జలాలకు చేరుకోవడానికి వారం రోజులకుపైగా పట్టవచ్చు. యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు మరికొన్ని నౌకలు, విమానాలు ఇప్పటికే మధ్యప్రాచ్య జలాలలో మోహరించి ఉన్నాయి.

హర్మూజ్ జలసంధిలో రష్యా, చైనా, ఇరాన్ సైనిక విన్యాసాలురష్యా, చైనా, ఇరాన్ దేశాలకు చెందిన నౌకా దళాలు హర్మూజ్ జలసంధి చుట్టూ ఉన్న జలాలలో యుద్ధ నౌకలను మోహరించి సైనిక విన్యాసాలకు సిద్ధమయ్యాయి. ఈ జలసంధి పర్షియన్ సింధుశాఖ నుంచి మహా సముద్రాలలోకి దారితీసే ఏకైక సముద్ర మార్గం. ఇది ప్రపంచంలోని అత్యంత వ్యూహాత్మక ప్రాంతాలలో ఒకటి. దీనికి ఉత్తర తీరంలో ఇరాన్, దక్షిణ తీరంలో యూఏఈ, ముసందమ్, ఒమన్ ఉన్నాయి. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తన సైనిక బలగాలను మోహరిస్తున్న నేపథ్యంలో రష్యా, చైనా, ఇరాన్ ఈ మూడు దేశాలు హర్మూజ్ జలసంధిలో విన్యాసాలు జరపబోతు న్నాయి. సముద్ర కార్యకలాపాల సమన్వయాన్ని బలోపేతం చేసుకునేందుకు, వాణిజ్య నౌకా మార్గాలను రక్షించుకునేందుకు ఇరాన్ నేతృత్వంలో విన్యాసాలు చేపడతామని రష్యా అధ్యక్షుని సలహాదారు నికొలే పాత్రుషెవ్ చెప్పారు. రష్యాకు చెందిన ఓ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాత్రుషెవ్ మాట్లాడుతూ వైమానిక సిబ్బంది, లాజిస్టిక్ నౌకలు, నౌకాదళ విమానయాన దళాలు విన్యాసాలలో భాగస్వాములవుతాయని తెలిపారు.

# కోర్టుకు హాజరుకానున్న మార్క్ జుకర్‌బర్గ్



లాస్ ఏంజిల్స్ : పిల్లలపై హానికరమైన ప్రభావాన్ని చూపుతున్నారనే ఆరోపణలపై సోషల్ మీడియా వేదిక మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ లాస్ ఏంజిల్స్ కౌంటీ సుపీరియర్ కోర్టుకు హాజరు కానున్నారు. ఇన్‌స్టాగ్రామ్ మెటా మరియు గూగుల్ యాజమాన్యంలోని యూట్యూబ్‌పై ఈ కేసు ఉంది. మార్క్ జుకర్‌బర్గ్ జ్యూరీ ముందు హాజరు కావడం ఇదే మొదటిసారి. మెటాపై జరిగిన కేసులో ఆయన గతంలో యుఎస్ కాంగ్రెస్ ముందు సాక్ష్యం ఇచ్చారు. సోషల్ మీడియాకు వ్యతిరేకంగా అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి కేసులు ఉన్నందున, ఈ కేసులో కోర్టు తీర్పు ఇతర కేసులకు కూడా వర్తిస్తుంది.

# యాసిడ్ దాడి నిందితులపై సానుభూతి ఉండకూడదు




న్యూఢిల్లీ : యాసిడ్ దాడి నిందితులపై కోర్టులు సానుభూతి చూపకూడదని, వారిపై మొత్తం వ్యవస్థ స్పందించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గురువార పేర్కొన్నారు. యాసిడ్ దాడి బాధితులను వికలాంగుల హక్కుల (ఆర్‌పిడబ్ల్యుడి) చట్టం, 2016 ప్రకారం నిర్దిష్ట వైకల్యాలున్న వ్యక్తులుగా అధికారికంగా గుర్తించాలని యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆర్డినెన్స్ ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలించాలని సిజెఐ కేంద్రాన్ని ఆదేశించారు. షాహీన్ మాలిక్ కేసు విచారణ 16 ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉందని తెలుసుకుని కోర్టు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 16 ఏళ్ల క్రితం షాహీన్ మాలిక్ (26 ఏళ్ల వయస్సులో) ఆమె కార్యాలయం వెలుపల దాడికి గురయ్యారు. 25 శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఇది యాసిడ్ దాడి బాధితులకు వైద్య మరియు చట్టపరమైన మద్దతు అందించేందుకు 2021లో బ్రేవ్ సోల్స్‌ను స్థాపించారు. యాసిడ్ దాడి కేసులను రోజువారీ ప్రాతిపదికన నిర్వహించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని సిజెఐ ప్రతిపాదించారు. యాసిడ్ దాడి కేసుల్లో పెండింగ్‌లో ఉన్న విచారణల సంఖ్య మరియు వివరాలను అందించాలని రాష్ట్ర హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్‌ను కోర్టు ఆదేశించింది. షాహీన్ మాలిక్ కోర్టుకు తన వాదనలు వినిపిస్తూ.. 2009లో హర్యానాలో తనపై దాడి జరిగిందని, 2013 వరకు కేసులో ఎలాంటి పురోగతి లేదని అన్నారు.నిందితుడికి శిక్ష పడింది కదా అని సిజెఐ ప్రశ్నించగా.. ఢిల్లీలోని రోహిణీలోని ట్రయల్ కోర్టులో తుది వాదనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును హర్యానా నుండి ఢిల్లీకి బదిలీ చేశారని అన్నారు. పోలీసులపై తనకు విశ్వాసం పోయిందని, తనపై దాడి చేసిన వారికి శిక్ష కంటే పరిహారం మాత్రమే కోరుకునే స్థాయికి తనను తాను తగ్గించుకున్నానని అన్నారు. అయితే ఒక మహిళా న్యాయాదికారి ఈ కేసులో జోక్యం చేసుకుని.. విచారణను తిరిగి చేపట్టారని, ఆమె తనకు న్యాయవ్యవస్థపై విశ్వాసం కలిగించారని అన్నారు. ఆమె కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి, ప్రతి రోజూ విచారణ చేపట్టేందుకు వీలుగా ప్రత్యేక దరఖాస్తు దాఖలు చేయాలని సిజెఐ షాహీన్ మాలిక్‌కు సూచించారు.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి జీవిత ఖైదు



దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ (శీశీఅ ాబని ాశీశ్రీ)కు జీవిత ఖైదు పడింది. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దేశంలో మార్షల్ లా విధించిన కేసులో తీర్పు వెలువడింది. చట్ట విరుద్ధంగా పార్లమెంటును తన గుప్పిట్లోకి తీసుకునేందుకు, నేతలను అరెస్టు చేసేందుకు, అనియంత్రిత అధికారాన్ని చెలాయిం చేందుకు సైన్యం, పోలీసు బలగాలను సమీకరించి నందుకుగానూ తిరుగుబాటు కింద ఆయన్ను దోషిగా నిర్ధరిం చినట్లు న్యాయమూర్తి జీ కుయ్-యోన్ తెలిపారు.ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ 2024 డిసెంబరులో అధికారంలో ఉన్న అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ దేశంలో 'మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలోనే ప్రకటనను విరమించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అభిశంసనకు గురై పదవి కోల్పోయారు. 'మార్షల్ లా' విషయంలో ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించాయని ఆరోపిస్తూ.. ఆయనకు మరణశిక్ష విధించాలని ప్రత్యేక ప్రాసిక్యూటర్ వాదించారు.

# పౌర అణు ఇంధన రంగంలో మరింత సహకారం



రష్యా : పౌర అణు ఇంధన రంగంలో పరస్పర సహకారాన్ని భారత్, రష్యా మరింత పెంచుకోనున్నాయి! ఇందుకోసం కొత్త ఒప్పందం కుదుర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు భారత్‌తో పౌర అణు సహకారంపై అవగాహన ఒప్పందానికి రష్యా పార్లమెంటు దిగువ సభ 'డ్యూమా' తాజాగా ఆమోదం తెలిపింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం భారత పర్యట నకు రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిణామం ప్రాధాన్యం సంతరించు కుంది. పుతిన్ పర్యటనలో భాగంగా ఇరు దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు తెలుస్తోంది. పుతిన్ గౌరవార్థం ప్రధాని మోదీ దిల్లీలో గురువారం ప్రైవేటు విందు ఏర్పాటు చేస్తారు. ఇరువురు నేతలు దేశ రాజధానిలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. రక్షణ, వాణిజ్య రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా చర్చిస్తారు.

# విపత్తు బాధితులకు లీజు ప్రాతిపదికన భూమి : ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : ప్రకృతి విపత్తుల్లో ఇళ్లు కోల్పోయిన వారికి లీజు పద్ధతిలో భూమిని కేటాయిస్తామని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రకటించారు. 2025లో ప్రకృతి వైపరిత్యాలతో నివాసాలను కోల్పోయిన కుటుంబాలకు 40సంవత్సరాల లీజు ప్రాతిపదికన ఐదు 'మర్లాస్' (1.60 ఎకరాలు) భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. ఉదంపూర్ జిల్లాలో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ప్రభావితమైన 6,400 కుటుంబాలకు రూ.23.49 కోట్లకు పైగా ఆర్థికసాయం అందించినట్లు ఆయన తెలిపారు. బిజెపి సభ్యుడు బల్వంత్ సింగ్ మంకోటియా అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. మంత్రిమండలి నిర్ణయం తీసుకుందని, ఈ ఏడాది జనవరి 2న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో భూకంపాలు, క్లౌడ్‌బరెస్ట్స్, కొండచరియలు విరిగిపడటం, వరదలతో నిరాశ్రయులైన ప్రతి భూమి లేని కుటుంబానికి ఐదు మర్లాస్ (1.60 ఎరాలు) ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. నివాస అవసరాల కోసం ఎటువంటి ప్రీమియం వసూలు చేయకుండా లీజు ప్రాతిపదికన భూమిని అందిస్తామని ఆయన చెప్పారు. లబ్ధిదారులు 40 సంవత్సరాల కాలానికి మార్లాకు రూ.10 వార్షిక గ్రౌండ్ అద్దె చెల్లించాల్సి వుంటుంది. దీనిని సమర్థ అధికారం ఆమోదం పొందిన తర్వాత నిబంధనల ప్రకారం మరింత పొడిగించవచ్చు అని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న షరతులకు లోబడి కేటాయింపు వుంటుందని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఉధంపూర్, చెనాని, రామ్‌నగర్ మరియు లట్టి-మరోతి తహసీల్‌లో మొత్తం 6,449 బాధిత కుటుంబతాలకు నిర్దేశించిన నిబంధనల ప్రకారం పరిహారం అందించబడిందని అన్నారు. ఉధంపూర్ తహసీల్‌లోని 2,666 బాధిత కుటుంబాలకు రూ.9.32 కోట్లు, చెనాని తహసీల్‌లోని 1,208 కుటుంబాలకు రూ.5 కోట్లకు పైగా మంజూరైందని చెప్పారు. రామ్‌నగర్ తహసీల్‌లో 2,298 బాధిత కుటుంబాలకు రూ.7.8635కోట్లు మంజూరు కాగా, లట్టి-మరోతి తహసీల్‌లో 277 కుటుంబాలకు కోటి రూపాయలకు పైగా సాయం అందించబడిందని అన్నారు. సర్వే బృందాలు నష్ట అంచనాను నిర్వహించాయని, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్‌డిఆర్‌ఎఫ్) నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారిని ధృవీకరించామని అన్నారు. సంబంధిత ఆర్థిక విధానాల ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరైందని, నేరుగా పంపిణీ చేశామని అన్నారు.


# రష్యా చమురు దిగుమతిని భారత్ పూర్తిగా నిలువరించలేదు : ఇగోర్ యుష్కోవ్



మాస్కో : రష్యా నుండి చమురు దిగు మతిని భారత్ పూర్తిగా నిలువరించలేదని జాతీయ ఇంధన భద్రతా నిధిలో ప్రముఖ నిపుణుడు ఇగోర్ యుష్కోవ్ పేర్కొన్నారు. "అమెరికా ఎగుమతి చేసే ముడి చమురు గ్యాస్ కండెన్సేట్ మాదిరిగానే తేలికపాటి గ్రేడ్‌లను కలిగి ఉంటుంది. అదే సమయంలో రష్యా సల్ఫర్ అధికంగా ఉండే ఉరల్‌కి చెందిన చమురును సరఫరా చేస్తుంది. దీనర్థం భారతదేశం అమెరికా నుండి దిగుమతి అయ్యే ముడి చమురును ఇతర గ్రేడ్‌లతో కలపవలిసి వుంటుంది. దీనికోసం అధనంగా ఖర్చు చేయాల్సి వుంటుంది. అంటే సాధారణ ప్రత్యామ్నాయం సాధ్యం కాదు. దీంతో భారత శుద్ధి కర్మాగారాలు రష్యన్ ముడి చమురు దిగుమతిని పూర్తిగా నిలువరించలేవు" అని ఆయన పేర్కొన్నారు. "రష్యా భారత్‌కు రోజుకి 1.5మిలియన్ బ్యారెల్సనుండి 2మిలియన్ బ్యారెల్స్ వరకు సరఫరా చేస్తుంది. అయితే అమెరికా అంత మొత్తంలో సరఫరా చేయడం సాధ్యం కాదు. ట్రంప్ ఈ వాణిజ్య చర్చలలో తాను గెలిచానని మరియు ఒప్పందం పూర్తిగా అమెరికా డిమాండ్లకు అనుగుణంగా జరిగిందని చూపించడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నారనే భావన కలుగుతుంది" అని అన్నారు. చివరిసారిగా, 2022లో రష్యా యూరోపియన్ మరియు అమెరికన్ మార్కెట్ల నుండి భారత మార్కెట్‌కు మారినపుడు, అది రోజుకు 1మిలియన్ బ్యారెళ్ల ఉత్పత్తిని తగ్గించింది. దీని ఫలితంగా ధరలు బ్యారెల్‌కు 120డాలర్లకు పెరిగాయి. అమెరికా గ్యాసోలీన్ మరియు డీజిల్ ధరలకు జీవితకాల గరిష్ట ధర నిర్నయించిందని యుష్కోవ్ గుర్తుచేసుకున్నారు. ట్రంప్ ప్రకటనపై బుధవారం రష్యా ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడారు. ఏ దేశం నుండైనా చమురును కొనుగోలు చేసే స్వేచ్ఛ భారత్‌కు ఉందని పేర్కొన్నారు. భారతదేశానికి చమురు మరియు ఇతర పెట్రోలియం ఉత్పత్తులను రష్యా మాత్రమే సరఫరా చేయదని తమకు, అలాగే ఇతర అంతర్జాతీయ ఇంధన నిపుణులకు తెలుసునని అన్నారు. ఈ ఉత్పత్తులను భారత్ ఇతర దేశాల నుండి కూడా కొనుగోలు చేస్తుందని, దీంతో ఈ ప్రకటన కొత్తగా ఏమీలేదని ఆయన తెలిపారు. చమురు కొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లు భారత్ నుండి ఎటువంటి ప్రకటన రష్యాకు రాలేదని పెస్కోవ్ మంగళవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. పెట్రోఉత్పత్తుల వాణిజ్యం భారత్ మరియు రష్యా రెండు దేశాలకు లబ్ధి చేకూర్చాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జెక్రోవా బుధవారం ఒక ప్రకటించారు. భారతదేశం రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుం దని మరియు అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని కొనసాగించడానికి దోహద పడుతుందని తాము భావిస్తున్నామని అన్నారు. భారతదేశం తమ భాగస్వాములతో ఈ రంగంలో సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆమె మీడియాతో అన్నారు.

# మేం భారత్‌తో ఆడబోం

## పాక్ ప్రధాని షెహబాజ్



టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్, భారత్‌తో మ్యాచ్ ఆడదని పాక్ ప్రధాని షెహబాజ్ మరోసారి ధ్రువీకరించారు. ఇస్లామా బాద్‌లో మంత్రి వర్గాన్ని ఉద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'మేం టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమనే విషయంలో చాలా క్లారిటీతో నిర్ణయం తీసు కున్నాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం' అని అన్నారు. కానీ తమ జట్టు భారత్‌తో ఆడకపోవడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. అయితే పాక్ నిర్ణయాన్ని ఐసీసీ ఇప్పటికే తప్పు పట్టింది. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమంది. ఎంపిక చేసిన మ్యాచ్‌లు మాత్రమే ఆడతా మనడం సమంజసం కాదంది. అయినా పాక్ తన పెంకితనం వీడటం లేదు. పొట్టి ప్రపంచ కప్ షెడ్యూల్ ప్రకారం టీమ్ఇండియాతో పాక్ ఈనెల 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా మ్యాచ్ ఆడాల్సిఉంది. భద్రత కారణాలను సాకుగా చూపుతూ తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ఐసీసీ మీద ఒత్తిడి తీసుకువచ్చింది. అయితే భారత్‌లో భద్రత పరంగా అంతా బాగానే ఉందని నిర్ధరణకు వచ్చిన ఐసీసీ అందుకు ఒప్పుకోలేదు. దీంతో బంగ్లాదేశ్ ప్రపంచకప్ నుంచి తప్పుకొంది. దాని స్థానంలో ఐసీసీ.. స్కాట్లాండ్‌కు అవ కాశం కల్పించింది.

# గీతం లో ఛత్రపతి శివాజీ 396వ జయంతి



**సాగర్‌నగర్, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ 396వ జయంతిని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. భారతీయతను, దేశభక్తిని నిండుగా కలిగి ఉండి నాయకత్వ లక్షణాలతో మొఘల్ దాడుల నుంచి మరాఠా ప్రాంతాన్ని రక్షించుకోవడంలో అసమాన పోరాట పటిమను శివాజీ కనబరిచాడని, శివాజీ చిరస్మరణీయుడని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతం ఆవరణలోని శివాజీ విగ్రహం శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. దేశ భక్తి, విజయ సాధనపై పోరాట పటిమను విద్యార్థులు చత్రపతి జివాజి నుంచి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ మహరాజ చరిత్ర, భారతదేశ హెరిటేజ్, కోడింగ్, ఎఐ ట్రెండ్స్ మరియు కంరెంట్ ఎఫైర్స్ టాఫిక్స్ మీద క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో...

గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరక్టర్ ప్రొఫెసర్ పి.భరణి చంద్రకుమార్, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డైరక్టర్ కె.తిరుపతిరావు, సి.ఎస్.ఇ విభాగం అధిపతి డాక్టర్ జి.వి.ఎస్.రాజ్‌కుమార్, గీతం వివిధ విభాగాల డైరక్టర్‌లు, వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**సాగర్‌నగర్, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** జిమ్‌సర్ ఆసుపత్రి మరియు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ద్వారా బయోటెక్నాలజీ విభాగం విద్యను అభ్యసిస్తున్న గీతం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం కల్లివానిపాలెం మండల పరిషత్ ప్రధాన పాఠశాలలో "ఆరోగ్యం మరియు పరిశుభ్రత అవగాహన"పై కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిభిరంలో జిమ్‌సర్ వైద్య నిపుణులు కళ్ల డాక్టర్ ఎమ్.దివ్య, చర్మవ్యాధుల డాక్టర్ సెల్వన్, చిన్నపిల్లల డాక్టర్ అరవింద్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. గీతం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొని ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజ సంక్షేమం గురించి వివరించి పాఠశాల ఆవ రణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పోషకాహర ప్రాధాన్యత వంటి అంశాలపై సహితం పాఠశాల విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శరత్‌బాబు, గీతం ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి. జి.రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు లక్కోజి కొండాజీ, పాఠశాల ఉపాధ్యాయరాలు లోకిరెడ్డి అరుణ్‌కుమారి, గీతం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

- జనవరి అడ్మిషన్ల గడువు ఫిబ్రవరి 28 వరకు
- ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్లు

ignou
THE PEOPLE'S UNIVERSITY

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జనవరి 2026 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలకోసం గడువును ఫిబ్రవరి 28 వ తారీఖు వరకూ పెంచింది. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, మరియు అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ఫిబ్రవరి 28 వరకు లభిస్తాయి. ఈ విద్యా సంవత్సరానికి గానూ ఇగ్నో అనేక రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను ఇగ్నో అందిస్తోంది. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

https://ignouadmission.samarth.edu.in/

అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువుతేదీ ఫిబ్రవరి 28, 2026. విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన డిగ్రీ కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థులకోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు డవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

**గడువు తేదీ 28.02.2026**

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు.

తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది
## బిఆర్ నాయుడు



**తిరుమల, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైకాపా నేతలు.. హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ఎప్పుడూ తితిదేకు నెయ్యి సరఫరా చేయలేదని.. ఇది నిప్పులాంటి నిజమని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "ప్రత్యక్షంగా, పరోక్షంగా నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి పరువు పోగొట్టుకున్నారు. జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో వ్యవహరించండి. నెయ్యి ధరలపైనా వైకాపా నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించాం. మా పాలక వర్గం రాగానే మొదటగా మేం స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీ పడకూదని నిర్ణయించుకున్నాం. తక్కువ ధరలకు సరకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించ డమేంటి? ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పెంచాం. స్వామి వారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోం. ఇదంతా ఆయన సొమ్మే. దేవదేవుని సొమ్మును నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదు" అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# పర్యాటక కేంద్రంగా బాపట్ల తీర ప్రాంత అభివృద్ధి



**బాపట్ల, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** తీర ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా గోవా పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బృందం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తీర పర్యాటక అభివృద్ధి, బీచ్ నిర్వహణ, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సవివరంగా చర్చించారు. బాపట్ల తీరాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గోవా నమూనాలను అనుసరించాలనే సంకల్పాన్ని కలెక్టర్.. ఆయనకు వివరించారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి
# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- తితిదే జేఈవో వి.వీరబ్రహ్మం



**ఒంటిమిట్ట, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో మార్చి 27 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని తితిదే జేఈవో వి.వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం ఎదుట తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించారు. భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలో, యాగశాలలో మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తితిదే స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో.. అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫొటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. ఆయన వెంట సీఈ టి.వి.సత్యనారాయణ, ఎస్‌ఈలు మనోహర్, నరసింహ మూర్తి, ఎస్‌ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, సీపీఆర్‌ఓ డా.టి.రవి, సీఎంవో డా.కుసుమ కుమారి, ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా.సునీల్, డీపీపీ ప్రత్యేక అధికారి రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం**
**28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్) :** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com